నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
గురువారం అక్టోబర్ 3, 2024



మహాత్మా గాంధీ ఆశయాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ - ములుగు

మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రం లోని గాంధీ పార్కు వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి-అహింస-సత్యాగ్రహం- ఆయుధాలుగా , సత్ మార్గంలో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. గాంధీ చూపిన మార్గంలో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. అనంతరం ములుగు ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు) సంపత్‌రావ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీష్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టుపై అధికారులకు శిక్షణ

నవతెలంగాణ-వరంగల్

ఒకే రాష్ట్రం- ఒకే కార్డు అనే నినాదాన్ని ముందుకు తీసుకు వెళ్ళుటకు తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించుటకు మార్గదర్శ కాలు జారీ చేసిన విషయం విధితమే. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అక్టోబర్ 3 నుండి7 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి పాల్గొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు మార్గదర్శకాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, తహసీల్దార్లు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీల పాత్ర చాల కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు చౌటపల్లికి మంత్రి సీతక్క రాక

సొసైటీలో ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ - పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని చౌటపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ, పరిశీలన చేయడానికి నేడు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరు కానున్నారు. ఏర్పాట్ల కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, వైస్ చైర్మన్ మధుసూదన్‌రావు, డైరెక్టర్‌లు గోపాల్‌రావు, రంగయ్య, తూమాటి శ్రీనివాస్, సుధీర్ రావు, బిక్షపతి, చాంప్ల, తహసీల్దార్ టి వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రంలో ఇటీవల జంగ వీరమల్లు, వడ్లకొండ గ్రామానికి చెందిన అలగునూరి సమ్మయ్య, ఇల్లందుల అంకూస్ మతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వీరితో పాటు మాజీ సర్పంచ్‌లు చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, గోనె విజయలక్ష్మి సంపత్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, చిదురాల వేణుగోపాల్, వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, ఉప సర్పంచ్ ఉప్పలయ్య, సంపత్‌రావు, సదానందం తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పరిరక్షణ అందరి బాధ్యత

ఎంపీడీఓ శంకర్‌నాయక్

నవతెలంగాణ - పర్వతగిరి

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీఓ శంకర్‌నాయక్ తెలిపారు. పర్వతగిరి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సాధారణ, స్వచ్ఛభారత్, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ అంశాలపై గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అలాగే గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పర్వతగిరి గ్రామపంచాయతీలో కారోబార్ మేడిశెట్టి కరుణాకర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, పంచాయతికార్యదర్శి రఘు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ మండల నాయకులు కృష్ణచైతన్యరెడ్డి

నవతెలంగాణ -చెన్నారావుపేట

మండల నూతన ఎస్సై రాజేష్ రెడ్డిని బీఆర్ఎస్ మండల నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామ సమస్యలపై ఎస్సైతో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, మండల యూత్ అధ్యక్షులు భూక్య రమేష్, మండల నాయకులు సాదు నర్సింగం, నర్మెట సాంబయ్య, యూత్ నాయకులు ఉప్పునూతల రాజు, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి సుమన్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానం

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండలంలోని లింగగిరి గ్రామంలో గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మంగీలాల్ ఘనంగా సన్మానించారు. బుధవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మల్టీపర్పస్ వర్కర్లు దాసరి రమేష్, వసునూరి సదయ్య, చిరంజీవి, మాదారపు స్వామిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ ఆయేషా పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, టైపిస్టు రజిత, పరకాల రాజన్న, దాతలు చీకటి రాజు, కుక్కల అశోక్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణాకర్, అంగన్వాడీ టీచర్ పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

8మంది కేసు : ఎస్‌హెచ్‌ఓ జి బాబులాల్

నవతెలంగాణ - గీసుగొండ

మండలంలో కోమ్మాల అంగడి శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఆట ఆడుతున్న 8మంది పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసామని ఎస్‌హెచ్‌వో జి బాబులాల్ బుధవారం తెలిపారు. బాదావత్ బాలు, గట్ల రామ చంద్రారెడ్డి, దారం సోత్ వీర్య, వంకుడోత్ తిరుపతి,గడ్డమీది కుమారస్వామి, ధోనికి కొమురయ్య, కడారి రాజు, జక్కుల రవి తదితరులపై కేసు నమోదు చేశారు. వారి నుండి రూ.30,780, 3సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్ హెచ్‌ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో ఠాణా సిబ్బంది పాల్గొన్నారు.

పక్కా సమాచారం సేకరించాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పక్కా సమాచారం సేకరించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజలకు ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డులు అందజేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా, గ్రామాలు పట్టణాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఈ నెల 3వ తేదీ నుండి సర్వే నిర్వహించనున్నారు. ఇందుకోసం బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులు, సర్వే టీం ఏర్పాటు చేసిన సమావేశానికి కమిషనర్ హాజరై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్ సర్వే నిర్వహణ తీరును సిబ్బందికి వివరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ... ఈనెల 3 నుండి 7 వరకు బల్దియా పరిధి హనుమకొండలో 10, 48వ డివిజన్ లలో వరంగల్ లో 12, 38 డివిజన్ లలో పైలెట్ ప్రాతిపదికన సర్వే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందు కోసం అధికారులు సిబ్బందినీ సమన్వయం చేస్తూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఇరు జిల్లాలకు బల్దియాకు చెందిన డిప్యూటీ కమిషనర్‌లు సంబంధిత హన్మకొండ, వరంగల్ ఆర్డిఓలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ పర్యవేక్షిస్తారని తెలిపారు. సుపరింటెండెంట్ లేదా సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారి టీం లీడర్‌గా వ్యవహరిస్తారని అన్నారు. ఇందులో వార్డు అధికారి, బిల్ కలెక్టర్, ఆర్పీలు, సభ్యులుగా ఉంటారని, వీరిని ఆర్ఓ లేదా సూపర్వైజర్‌లు పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రతిరోజు 50 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరిస్తాయని ఇందుకోసం సంబంధిత డివిజన్ ప్రజలు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు ఈ డిజిటల్ కార్డుకు ఎలాంటి సంబంధం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అందించే యూనిక్ ఐడి అని అన్నారు. ఫ్యామిలి డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి వచ్చేలా ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబం వివరాలు వాస్తవ సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని అన్నారు. గతంలో ఇంటి యజమానుడిని ప్రామాణికంగా తీసుకొని సర్వేలు నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళను యజమానిగా తీసుకుంటున్నట్టు చెప్పారు. సదరు కుటుంబానికి చెందిన వ్యక్తుల అభిప్రాయం మేరకు మాత్రమే మహిళను యజమానిగా తీసుకొని సమాచారం నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్ ఓ యూసుఫొద్దీన్, శ్రీనివాస్, శహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ 155వ జయంతి










నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టరేట్ సంధ్యారాణి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డాక్టర్ సత్యశారదా, పి. ప్రావీణ్య జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే,అదనపు కలెక్టరేట్ సంధ్యారాణి తదితరులు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

చిరస్మరణీయుడు మహాత్మ గాంధీ

చిరస్మరీయులు మహాత్మా గాంధీ అని బల్దియా కమిషనర్ అశ్విని తాణాజీ వాకడే అన్నారు. వరంగల్ మహ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం లో బుధవారం మాహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. జిడబ్ల్యూ ఎంసీవింగ్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : పట్టణంలో మహాత్మాగాంధీ 155 వ జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజనీ కిషన్, కమిషనర్ ఈసంపెల్లి జోనా గాంధీ చిత్ర పటానికి పూలమావేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు పారిశుధ్య కార్మికులను సన్మానించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఎలకాంటి విజయ్ పాల్గొని మాట్లాడారు. మహాత్మా గాంధీ చూపిన మార్గం భవిష్యత్తు తరాలకు ఆదర్శమన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి, మాజీ సర్పంచ్, రజనీ భారతి, కాంగ్రెస్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మసూద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, సీనియర్ నాయకులు బాబురావు, మాజీ వార్డు మెంబర్ రమేష్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి ఎంపీడీఓ శ్రీవాణి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సూపరింటెండెంట్ ఆయిశాపర్వి సీనియర్ అసిస్టెంట్ నరేందర్, టైపిస్ట్ రజిత, గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, సందీప్, ప్రణవ్, అటెండర్లు నీలా,సారంగం,హాజరై గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు భూక్య గోపాల్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు హరీష్, మాజీ ఎంపీటీసీ రమ బాయి పాల్గొన్నారు.

పర్వతగిరి : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాలోతు శంకర్‌నాయక్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాక శ్రీనివాస్, డీఆర్‌డీఏ అధికారి బిక్షపతి, ఈసి రాజు, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్, సీనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏనుగల్‌లో మండల వ్యవసాయ అధికారి, స్పెషల్ ఆఫీసర్ టి.ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, నాయకులు యాకూబ్,అంజన్ రావు, భాస్కర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బైరి రాజశేఖర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, పట్టణ అధ్యక్షులు కూసం రాంచందర్, యూత్ సభ్యులు రజనీకాంత్ పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ఖిలా వరంగల్ తూర్పుకోట ప్రాంతానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బోలుగోడు ఆచారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రాంగోపాలపురం ఎలగందుల అమత స్మారక వద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 37, 42వ డివిజన్ల కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, గుండు చందన పూర్ణచందర్ పాల్గొని గాంధీ, ఆచారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆచారి వారసులు అమత్ వర్మ, అరుణ్ స్థానికులు కందిమల్ల మహేష్, కేశవరాజు, రాంబాబు, రామ్మూర్తి, కుమార్, కిషోర్, శ్రీను, చందర్, రమేష్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గలో...

గాంధీ జయంతి సందర్భంగా బుధవారం కాశిబుగ్గ లోని శివాలయం వద్ద గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ రవీందర్, శ్రీరామ్ శ్రీనివాస్, వినితెడ్డి ప్రశాంత్, వేములపల్లి సోమేశ్వర్, వనమాల కృష్ణమూర్తి, వనమాల శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్డు హరిత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని నిర్వహించారు. తాసిల్దార్ ముప్పు కృష్ణ, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

నెక్కొండ : గాంధీ జయంతిని పురస్కరించుకొని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పీసీసీ సభ్యులు శొంఠిరెడ్డి రంజిత్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. పాలక వర్గ సభ్యులు రమేష్, దొడ్డ విజయకుమార్, రావుల మైపాల్ రెడ్డి, తాళ్లూరి నర్సింహా స్వామి , కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి కష్ణ మీనన్‌రావు పాల్గొన్నారు. నెక్కొండలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వేడుకల్లో సొసైటీ చైర్మన్ మారం రాము, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, గరికపాటి కృష్ణారావు, తోట సాంబయ్య, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

తోట మైదాన్‌లో ఎంగిలిపూల బతుకమ్మ





వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/వరంగల్ :

బతుకమ్మ సంబరాల్లో భాగంగా తొలిరోజు (ఎంగిలిపూల బతుకమ్మ) వేడు కను పురస్కరించుకొని వరంగల్ కొత్తవాడ తోటమైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధా రాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ బతుకమ్మ ఆడారు. అలాగే

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

తెలంగాణలో అతిపెద్ద పండుగ, పూలనే పూ జించే సాంస్కృతిక పండగ బతుకమ్మ పండుగ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సతీమణి నీలిమ రెడ్డి, కుమార్తె గోదా రెడ్డి అన్నారు. ఎంగిలి పూల బతుకమ్మ పురస్కరిం చుకొని బుధవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనం గా నిర్వహించారు. 9 రోజులు తీరొక్క పూలతో తెలం గాణ సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని కోరుకున్నారు.



డ్రగ్స్ మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకోవాలి

ఎస్‌హెచ్‌వో బాబులాల్

నవతెలంగాణ - గీసుగొండ

కళాశాలలకు వెళ్తున్న పిల్లలను వారి తల్లిదండ్రులు గమనిస్తూ డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని గీసుగొండ ఎస్‌హెచ్‌వో జి బాబులాల్ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీ పక్షోత్సవం, ప్రత్యేక గ్రామ సభలో భాగంగా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామాలకు డ్రగ్స్ చేరిందని తల్లితండ్రులు జాగ్రత్త వహించి మీ పిల్లల భవిష్యత్ కాపాడుకోవాలని కోరారు. ఫేక్ కాల్స్ ద్వారా డబ్బులు పోయిన మరుక్షణమే 1930 నెంబర్‌కి కాల్ చేయాలని, స్థానిక పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. ఆగస్టు నుండి సెప్టెంబర్ వరకు 5 గురు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అర్జీ పంచాయతీరాజ్ విభాగం కన్సల్టెంట్ కె ఆశాలత, డీఆర్డీఓ కౌసల్య దేవి, స్వచ్ఛ భారత్ జిల్లా కన్సల్టెంట్ శ్రీనివాస్‌రావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ కమలాకర్, తహసీల్దార్ ఎండీ రియాజుద్దీన్, మెడికల్ ఆఫీసర్ రవీందర్, ఎస్ఐ అర్జీ ఇన్‌చార్జి నిమ్మల శేఖర్, ఏపీఎం సురేష్ కుమార్, ఏపీఓ చంద్ర కాంత్, ఈసి శ్రీలత, సీసీ సుజాత, టీఏ సుష్మా స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పండగ పూట నీరు లేక. మహిళల నిరసన



నవతెలంగాణ - పర్వతగిరి

పండగ పూట నీళ్లలేక అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడని ఆరోపిస్తూ వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామపంచాయతీని బుధవారం స్థానిక మహిళలు ముట్టడించారు. అనంతరం ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు తమ గోడును వెలిబుచ్చారు. గత ఐదు రోజులుగా నీళ్ళు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ పండగ పూట నీరు లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

మొదలైన బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

తెలంగాణ గ్రామీణ సంస్కృతికి అద్దంపట్టే ప్రకృతితో మమేకమయ్యే బతుకమ్మ పండుగ సంబరాలు బుధవారం నుండి ఎంగిలిపూల బతుకమ్మతో వాడవాడల్లో ఘనంగా మొదలైంది. బతుకమ్మను రోజుకో పేరుతో తొమ్మిది రోజుల పాటు మహిళలు కొలుస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను అలంకరణ కోసం ముందు రోజే రకరకాల పువ్వులు కోసుకొని వచ్చి నీళ్లలో వేస్తారు. మర్నాడు వాటితో బతుకమ్మను అలంకరిస్తారు, కాబట్టే ఎంగిలిపూల బతుకమ్మ అని పేరు వచ్చింది. బతుకమ్మను పూలతో పేర్చి తమలపాకులు ఉంచి పసుపుతో తయారుచేసిన గౌరమ్మను పూల మధ్యలో పెట్టి మహిళలు పూజలు చేస్తారు . బతుకమ్మ ఆట పూర్తయ్యాక పసుపు గౌరమ్మ మహిళలు తీసుకొని పూలను తులసీ గద్దె వద్దనే వేస్తారు. ఇలా తొమ్మిది రోజులపాటు తొమ్మిది నైవేద్యాలతో బతుకమ్మ వేడుకల్ని ఘనంగా జరుపుకుంటారు. చివరి రోజు సద్దుల బతుకమ్మను అంగ రంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ. కాగా మండల కేంద్రంలో రామాలయం బస్టాండ్, బొడ్రాయి, శివాలయం, క్రాస్ రోడ్ ఇలా ఆయా వీధుల్లో ఎంగిలిపూల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక సీఐ శ్రీనివాసు, ఎస్సై తాజుద్దీన్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


నర్సంపేటలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం | అక్టోబర్ 03, 2024 | www.navatelangana.com

కమిషనరేట్ పరిధిలో డీజే వినియోగంపై నిషేధం

● వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా ప్రజలు, ముఖ్యం గా వృద్ధుల ఆరోగ్యం దెబ్బ తింటుందనే కారణంతో ఇకపై వరంగల్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ.1లక్ష జరిమానా ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఓగ్లాపూర్‌లో ఈజీఎస్ గ్రామసభ



నవతెలంగాణ-దామెర

మండలంలోని ఓబులాపూర్‌లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ గ్రామసభను బుధవారం నిర్వహించారు. ప్రత్యేక అధికారి ఎండి.ఖురేషి అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల ప్రణాళికను తయారీ మొదలైన అంశాలపై గ్రామ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి నరేష్, ఈసీ రాజేష్, ఎఫ్ ఏ శంకర్, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్త గ్రామస్తులు పాల్గొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జీపి సిబ్బందిని ప్రత్యేక అధికారి ఖురేషి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేష్, ఈసీ రాజేష్, ఎస్ఏ నల్ల శంకర్, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధితుడికి సెల్ ఫోన్ అందజేసిన ఎస్సై



నవతెలంగాణ-వేలేరు

పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బుధవారం బాధితునికి అందజేసినట్లు ఎస్సై ఎ.సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వివరాలు తెలుపుతూ మండల కేంద్రానికి చెందిన బొమ్మరబోయిన బాణయ్య సెల్ ఫోన్‌పోయిందని సీఈఐఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఫోన్‌ను ఆచూకి తెలుసుకుని బుదవారం బాణయ్యకి అందించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ గ్రామాలు



నవతెలంగాణ-నడికూడ

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ గ్రామాలు రూపొందుతాయని ఎంపివో, ప్రత్యేక అధికారి చేతన్‌రెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమంలో ప్రజలు పాల్గొని సహకరించినపుడే స్వచ్ఛ గ్రామంగా తయారు అవుతుందన్నారు. 2025-26 సంవత్సరానికి ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనులను సూచించాలని కోరారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల విజేతలకు ప్రత్యేక అధికారి, గ్రామ పెద్దలు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను ఈ సందర్భంగా సన్మానించి వారికి యూనిఫామ్స్ ప్రత్యేక అధికారి అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్, పూరరవీందర్‌రావు,మలహల్‌రావు, ఫీల్డ్‌అసిస్టెంట్ రాములు, మొగిలి, సదానందం, శ్రీనివాస్, కుమారస్వామి, ప్రవీణ్, రాజయ్య సుధాకర్, సురేందర్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాల్లో బుధవారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరోక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆయా గ్రామాల్లోని ఆలయ ప్రాంగణాలలో కోలాటాలతో బతుకమ్మ పాటలుపాడుతూ ఆడారు. అనంతరం ఒకరికొకరు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌లు, అర్చకులు, పంచాయతీ కార్యదర్శులు మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా హైమాస్ లైట్లు, సౌండ్ బాక్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

శాంతి, అహింసమార్గం చూపిన వ్యక్తి గాంధీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజలకు శాంతి,అహింస మార్గాలను చూపిన వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగెళ్లపల్లి తిరుపతి అన్నారు. మండలంలోని నాగారంలో గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో స్పెషల్ ఆఫీసర్ కర్ణాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు గౌరురాజిరెడ్డి, బండారి మొగిలి,తిరుపతిరెడ్డి, చందరాజు సంతోష్, లింగారెడ్డి, దేవేందర్,సురేష్, శ్రీనివాస్, రమేష్, నరేష్, వెంకటేష్, రాజయ్య, రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో జరిగిన గాంధీజీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ జడ్పీటీసీ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, వెం కటస్వామి, రవీందర్, మధు, చంటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌లపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ జంగా ఫిర్యాదు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టి అవమానపరచిన విషయంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిలు మడికొండ పోలీస్ స్టేషన్‌లో బుధవారం సీఐకి ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 26న సిద్దిపేట జిల్లా మిడిదొడ్డి కేంద్రంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా వేదికపై జిల్లాఇంచార్జ్ మంత్రి సురేఖ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎంపీ రాఘునందన్ రావు వేలాదిమంది సమక్షంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖను స్థానిక ఎంపీ రాఘునందన్‌రావు గౌరవపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ కు చెందిన సోషల్ మీడియా నుంచి కొందరు దారుణంగా చిత్రీకరించి నుంచి పోస్టులు పెట్టి మంత్రిని, మహిళా లోకాన్ని అవమానపరిచారన్నారు. ఇటువంటి సంఘ వ్యతిరేక చర్యలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లపై చట్టత్యాచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు, కులసంఘాల నాయకులు, మాజీ సర్పంచ్‌లు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

● మున్సిపల్ కమిషనర్ కే.నరసింహ



నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయుటకు నిర్ణయించినందున పైలట్ సర్వే ద్వారా ప్రజలు సర్వే టీంకు సహకరించాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలోని రెండవ ఎలక్షన్ వార్డు ను ప్రతి కుటుంబ ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. వార్డు ప్రజలు ఈనెల 3 నుండి 8వ తేదీ వరకు సర్వే టీం ప్రతి కుటుంబంలో ఫ్యామిలీ కార్డు సర్వే చేపట్టడం జరుగుతుంది .అందుకు సహకరించి ప్రజలు అందుబాటులో ఉండి సర్వే టీంకు సహకరించి సద్వినియోగ చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషిచేయాలి : పెరుకారి శ్రీధర్‌రావు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వాతంత్ర్యం కంటే పారిశుధ్యం ప్రాణావసరమని వందేళ్ల క్రితమే పరిసరాల పరిశుభ్రత పై ఉద్యమాలు నిర్వహించి ప్రజలలో అవగాహన పెంపొందించిన ఘనత మహాత్మాగాంధీజీదేనని, దేశంలోనే అత్యంత నిజాయితీపరుడైన నాయకుడు లాల్‌బహదూర్‌శాస్త్రీ అని ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుకారి శ్రీధర్‌రావు అన్నారు. బుధవారం గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రీల జయంతిని పురస్కరించుకొని ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ చిందం రవీందర్ మాట్లాడుతూ సత్యం, అహింస అనేవి ఆయుధాలుగా శాంతియుతంగా ఉద్యమాన్ని నడిపిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని తెలిపారు. గాంధీజీ జీవిత చరిత్రను విద్యార్థులు అందరూ చదివేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్, వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి మాధవ పెద్ది రమేష్ రెడ్డి , కొండా నరసింహారావు, కనుకుంట్ల రవికుమార్, అమర్నాథ్ రెడ్డి, తూముల రాంగోపాల్ రావు, ఓమ ప్రకాష్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ విధానాలు ప్రపంచానికే స్ఫూర్తిదాయకం















నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింసమార్గం ఎంచుకుని గాంధీజీ ప్రపంచానికే స్ఫూర్తిదాయకంగా నిలిచారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా హన్మ కొండ పబ్లిక్‌గార్డెన్‌లోని గాంధీజీ విగ్రహనికి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పీ.ప్రావీణ్య, డాక్టర్ సత్యశారదదేవి, కాంగ్రెస్ వరంగల్ జిల్లాఅధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గాంధీజీ జయంతి సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.గాంధీచూపిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలను అనుసరించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంలో...

మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతరం ఇంఛార్జ్ డైరెక్టర్లు బి. ఆశోక్ కుమార్, టి.సదర్‌లాల్, వి.తిరుపతిరెడ్డి, బి.ఆశోక్‌కుమార్, ఇంఛార్జ్ డైరెక్టర్ టి.సదర్‌లాల్, ఇంఛార్జ్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, సీజీఎంలు కె.రాజుచౌహాన్, కె.కిషన్, రవీంద్రనాథ్, అశోక్, కె.ఎస్‌గుట్ట కె.రమేష్, జీఎంలు మాధవరావు, శ్రీకృష్ణ, నాగప్రసాద్, కృష్ణమోహన్, వెంకటకృష్ణ , శేషారావు, సత్యనారాయణ , అన్నపూర్ణ కంపెనీ సెక్రటరీ కె . వెంకటేశం, ఇంజనీర్స్, అకౌంట్స్, ఉద్యోగులు, ఆర్టిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో....

హనుమకొండలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటాలకు డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్లు తత్తెరలక్ష్మణ్, జన్ను రవి, కరాటే ప్రభాకర్, గోరంట్ల రాజు, బాలరాజు, సాబీర్, కోదాటిఅనిల్, అజీజ్ ఖాన్, పరమేష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కేయూలో...

ప్రపంచం గర్వించదగిన వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ' అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ చిర్రారాజు, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్‌గార్డెన్‌లో....

తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణతోపాటు కమిటీసభ్యులు గాంధీ జయంతి సందర్భంగా హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో గాంధీ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ వరంగల్, హనుమకొండ జిల్లాలను ఒకే వరంగల్ జిల్లాగా మార్చి సమగ్ర అభివద్ధికి తోడ్పడాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పింగిలి సంపత్ రెడ్డి పుల్లూరు సుధాకర్ సోమ రామమూర్తి, కే.వీరస్వామి, మందవీరస్వామి, బాబురావు మల్లికార్జున్, సోమిడి శ్రీనివాసు, అంబయ్య, నవీన్, తెలంగాణ కొమురయ్య, రామారావు పాల్గొన్నారు.

ఐనవోలు : మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఒంటిమామిడిపల్లిలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గిరుకరాజు,పిఎసిఎస్ డైరెక్టర్ రాజారపు కుమారస్వామి, మాజీ సర్పంచ్ మేరుగు రాజేశ్వర్, మహమ్మద్ రఫీ, గిర్క సంపత్ ,పెండ్లి మొగిలి, పెండ్లి సంపత్, కొన్కటి శంకర్‌రెడ్డి, గోనె కుమారస్వామి, గూడ రాజు, పెండ్లి లక్ష్మినారాయణ, రాజారపు రాజశేఖర్, మజ్జిగ రాజు, మిరియాల సంతోష్ కుమార్, ఉడుత శ్రీకాంత్, పెంతల వెంకన్న, కడ్దూరి రాజు, పొన్నాల రాజు,మామిండ్ల రంజిత్, గిర్క రాజ్ కుమార్, పెంతల వీరస్వామి,ఏసిరెడ్డి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పింగిళి మహిళా కళాశాలలో

నయీంనగర్ : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టి నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సురేష్‌బాబు, అధ్యాపకులు ఎస్.మధు, డాక్టర్ కె.శ్రీనివాస్, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ ప్రతిభ, విద్యార్థినులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ లో...

మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ని పురస్కరించుకొని బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బాశెట్టి హరి ప్రసాద్, డాక్టర్లు జె.కిషన్‌రావు, టి. మదన్ మోహన్ రావు, మొహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

శాయంపేట : మహాత్మాగాంధీ ఆశయాలను, సిద్ధాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం తూచాతప్పకుండా అమలుపరుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుఅన్నారు. మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం గాంధీజీ 155 వ జయంతి వేడు కలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని గాంధీ విగ్ర హానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి ర వీందర్, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, ప రకాల ఏఎంసీ మాజీచైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, నాయకులుచిందంరవి, కుమారస్వామి, మార్కండేయ, కట్టయ్య, రాజేందర్, వలి హైదర్, జంగారెడ్డి పాల్గొన్నారు.

పరకాల : గాంధీ స్ఫూర్తి నవసమాజానికి ఆదర్శమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. బుధవారం గాంధీ జయంతి వేడుకలు పురస్కరించుకొని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్లరాజిరెడ్డి, కౌన్సిలర్లు సంపత్, సారయ్య, బండి రాణి-సదా నం దం, కొయ్యడ శ్రీనివాస్, గోనాథ్, మచ్చ సుమన్, రాజమౌళి, బొచ్చు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంపత్, జూనియర్ అసిస్టెంట్లు మహేష్, దివ్య శ్రీ మాత, వీఆర్ఏలు పాల్గొన్నారు. దామెర ఒగ్లాపూర్ దమ్మన్నపేట పసరుగొండ ఊరుగొండ మొదలైన గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వేలేరు : మండల కేంద్రంలోని గాంధి విగ్రహంవద్ద బిఆర్ఎస్ వేలేరు కన్వీనర్ ఇట్టబోయిన భూపతిరాజు ఆధ్వర్యంలో గాంధీ, జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రీ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇట్టబోయిన సంపత్, జక్కిరెడ్డి రవీందర్ రెడ్డి, జిల్లెల్ల శామ్ కుమార్, గంగారపు రాజు, మోతె రాజు, శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపన కోసం కేవీపీఎస్ సమరశీల పోరాటాలు

● కేవీపీఎస్ 26వ వార్షికోత్సవ సభలో మంద సంపత్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సమ సమాజ స్థాపన కోసం కేవీపీఎస్ సమరశీల పోరాటాలు సాగిస్తుందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. కేవీపీఎస్ ఏర్పడి 26 ఏళ్ల పూర్తయిన సందర్భంగా జిల్లా కమిటీఆధ్వర్యంలో బుధవారం పబ్లిక్ గార్డెన్ వద్ద 26వ వార్షికోత్సవ సభను జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన నిర్వహించగా జిల్లాఉపాధ్యక్షులు ముడుసు నారాయణ జెండావిష్కరించి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2 గాంధీజయంతి రోజున అహింసా మార్గంలో పోరాడాలని, ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలుగా ఏర్పడిన కేవీపీఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, నేడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల వివక్షతలకు వ్యతిరేకంగా అనేక విధాలుగా పోరాటాలు చేసిందన్నారు. రాష్ట్రంలో అనేక రకాలుగా జరుగుతున్న వివక్షతలను గుర్తించాలని దాని కోసం ప్రభుత్వం కమిషన్ వేయాలని పోరాడి జస్టిస్ పున్నయ్య కమిషన్ వేయించి 56 రకాలుగా వివక్షతలు మొదట వెలికితీయడంతోపాటు ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించిందని పేర్కొన్నారు. అంతేకాకుండా కులాంతర వివాహితులకు రూ.2.5 లక్షల ప్రోత్సాహన్ని ఇచ్చే జీవో 12ను, 101 యూనిట్ల ఉచిత విద్యుత్, స్మశాన స్థలాలు, అనేక పోరాటాల ద్వారా అనేక విజయాలు సాధించిందన్నారు. నేడు ఈ రాష్ట్రంలో జరుగుతున్న కుల దురంకారహత్యలపై రాజీలేని పోరాటం నిర్వహించిందన్నారు. ఈ సమాజంలో అంటరానితనం, కుల వివక్షత లేని సమ సమాజ స్థాపన కోసం కేవీపీఎస్ జిల్లా వ్యాప్తంగా రాజులేని పోరాటాలు నిర్వహిస్తుందని హను మకొండ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, గ్రామాల్లో కేవీపీఎస్ ఆవిర్భా వ దినోత్సవ. వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శి గడ్డం అశోక్, దానబోయినరాంబాబు, బోట్ల సారంగం, చెరుపల్లి కుమార్, శీలం శ్రీనివాస్, సుకర్ణ, సుభద్ర, ఇస్లావత్ రవీందర్, దాసరి నరేష్, రేణికుంట్ల చందర్, జూలియా, సురేష్, కనకం రాజేందర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు, సీఐటీయూ జిల్లా నాయకులు కారు ఉపేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మంత్రి కొండ సురేఖపై సామజిక మధ్యమాల్లో బీఆర్ఎస్ నేతల వైఖరిపైన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులుగా ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్థానిక జిల్లా ఎంపీ స్వాగతం తెలుపుడంలో తప్పు ఏముందని ప్రశ్నించారు. మీ పదేళ్ల హయాంలో ఏ ఒక్కరోజు మహిళను గౌరవించిన దాఖలాలులేవని, మహిళలకు కనీస మర్యాదలు చూపలేని సంస్కారహీనులని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా హరీష్ రావు, కేటీఆర్ లు మహిళలను గౌరవించే విధానాలు నేర్చుకోవాలన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ నేతలు సామాజిక మాధ్యమాల్లో తమ వికృత రూపం ప్రదర్శిస్తూ విలువలని మంటగలుపుతున్నారన్నారు. హరీష్‌రావు ఇప్పటికైనా మంత్రి కొండా సురేఖకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ నేతలు రోడ్లపై తిరుగలేరని ఎమ్మెల్యే హెచ్చరించారు.

దంచి కొట్టిన రాళ్ల వర్షం

శాయంపేట : మండలంలో బుధవారం మధ్యాహ్నం 3గంటల నుండి 4 గంటల వరకు భారీవర్షం కురియడంతో ప్రజలు మండుటెండ నుం డి ఉపశమనం పొందారు. బుధవారం కురిసిన చిన్నచిన్న రాళ్ల వర్షం కురియడంతో వాతావరణం చల్లబడి ప్రజలు, రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చారిత్రక రుద్రేశ్వరాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు









నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పూలనే దేవతగా భావించి కొలిచే గొప్ప సంస్కృతి తెలంగాణకే సొంతం. అలాంటి సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ చారిత్రకమైన ఓరుగల్లు నగరంలో వాడవాడనా బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై 9రోజులపాటు వివిధ రూపాల్లో పూజలు అందుకొని సద్దుల బతుకమ్మతో తొమ్మిదో రోజున వైభవంగా మహిళల ఆట పాటలతో కోలాహల మధ్య ముగుస్తుంది. ముఖ్యంగా నగరంలోని చారిత్రకమైన దేవాలయం రుద్రేశ్వరాలయంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. దానిలో భాగంగా ఈ సంవత్సరం సైతం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిఏర్పాట్లుచేసి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పేలా వైభవపేతంగా నిర్వహించారు. హనుమకొండ నగరంతో పాటు జిల్లాలోని ప్రతీమండల కేంద్రంతోపాటు గ్రామాల్లో సైతం బతుకమ్మ వేడుకలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో నిర్వహించుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో పలువురు ప్రముఖ మహిళా ప్రజా ప్రతినిధులు సైతం పాల్గొని ఆడిపాడారు. ముఖ్యంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య తన ని వాసంలో బతుకమ్మను అందంగా పేర్చి బతుకమ్మ చరిత్రను తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నేటి యువతకు తెలిపేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమరెడ్డి, కూతురు గోదారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను మహిళలతో కలిసి ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్ల జ్యోతి హనుమకొండలోని తన నివాసంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని ప్రపంచంలో ఎక్కడ కూడా పూలను దేవతగా కొలిచే సంస్కృతి లేదని అది కేవలం తెలంగాణకు మాత్రమే సొంతమని అన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో కార్యాలయంలో ఎల్ భాస్కర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రేఖ అశోక్, గ్రామపంచాయతీ కార్యాలయంలో విజేందర్, ధర్మరావుపేట కార్యదర్శి షఫీ, గాంధీనగర్‌లో రాకేష్., మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు చోటేమియా, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, నాయకులు బోట్ల పాటి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, మాజీ వార్డ్ మెంబర్ ఓధాకర్ హాజరై మహాత్మా గాంధీకి ఘన నివాళి అర్పించారు.

గాంధీ ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో బుధవారం స్థానిక బస్టాండ్ (రావి చెట్ల) దగ్గర కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలని రమేష్‌రెడ్డి అన్నారు. సీనియర్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, కావేటి రాజేశం, చల్ల చిన్నన్న, రత్న రాజిరెడ్డి, భండం రమేష్, ములుకల్ల ఓదెలు, బస్వ కిష్టయ్య, సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవపూర్ మండలవ్యాప్తంగా...



మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని మండలంతోపాటు ఎల్కేశ్వరం, బొమ్మపూర్, బెగులూరు, సూరారం, అంబటిపల్లి, పెద్దంపేట ఎనకపల్లి, రాపల్లి కోట, ఎడపల్లి, కుదురుపల్లి, మెట్పల్లి, కాళేశ్వరం అన్నారం చంద్రుపల్లి, మద్దులపల్లి పలుగుల 18 గ్రామపంచాయతీల్లో గాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామ సభ నిర్వహించి స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా చేసిన పనుల పై చర్చించారు. అనంతరం శానిటేషన్ సిబ్బందిని సన్మానించారు. ఉపాధి హామీ 2025-26లో చేయాల్సిన పనుల పై గ్రామ సభలో వివరించారు. ప్రజలు,రైతులు ఉపాధి హామీ పథకం లో వివిధ రకాల హార్టికల్చర్ తో వివిధ రకాల పండ్ల తోటల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పలు తీర్మానాలు చేశారు. గ్రామ కార్యదర్శులు, జీపీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : మహాత్మ గాంధీ జయంతిని మండల కేంద్రమైన తాడిచెర్ల పంచాయతీ కార్యాలయ ఆవరణలో కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపిడిఓ శ్యాంసుందర్ హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం జీపీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎంపీఓ విక్రమ్ కుమార్, ఏపీఎం కమల స్వశక్తి మహిళలు,జీపీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి : తహసీల్దార్

నవతెలంగాణ-చిట్యాల



దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా గాంధీని ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ నల్లబెల్లి హేమ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో త హసీల్దార్ హేమ, పోలీస్ స్టేషన్‌లో రెండవ ఎస్సై శాఖన్ వేరువేరుగా జరి గిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పంచారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద గాంధీ జ యంతిని నిర్వహించారు. ఏఎస్సై సమ్మిరెడ్డి, ప్రొబేషనరీ ఎస్ఐ మహేష్, రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, సురేందర్, మహిళా కానిస్టేబు ల్ కోమల మమత, చంద్రకళ, రెవెన్యూ జూనియర్ అసి స్టెంట్లు దేవేందర్ రెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.



చిట్యాల : మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ టౌన్ కమిటీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుగు లక్ష్మి మండల కో ఆప్షన్ సభ్యులు రాజ్ మహమ్మద్ పాల్గొన్నారు.



మల్హర్‌రావు : మహాత్మ గాంధీ జయంతిని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో గాంధీజీ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. తహసీల్దార్ రవికుమార్ హాజరై మాట్లా డారు. గాంధీ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు కుక్కడపు అశోక్, కుక్కడపు వెంకటేశ్వర్లు, కోడీమ్యాల బాస్కర్, బెజగం సతీష్, ఒల్లాల రమేష్,ప్రసాద్,రేపాల హరీష్,యంసాని రమేష్, రవిచంద్ర పాల్గొన్నారు.

రేగొండ : మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, బీఆర్ఎస ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అంకం రాజేందర్, బీజేపీ ఆధ్వర్యంలో మొండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మాడూరి ముక్తే శ్వర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు పున్నం రవి, కొలెపాక సాంబయ్య,పట్టెం శంకర్, గండి తిరుపతి, చంద్ర మౌళి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి, పిఏసి ఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, సృజన్, బీజేపీ నాయకులు లింగారెడ్డి బుచ్చిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు సంపత్, పాల్గొన్నారు.



టేకుమట్ల : టేకుమట్ల మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షులు పెరుమళ్ళ క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, వీవర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడేపు సంపత్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ కోశాధికారి శాస్త్రాల కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం మండల నాయకులు శ్రీనివాస్, రవి చిరంజీవి, మండల యూత్ అధ్యక్షులు నూనేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫాంలు పంపిణీ



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి బుధవారం ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. వారికి ఎన్ని ఇచ్చిన తక్కువేనన్నారు ఉదయం లేచినప్పటి నుండి వీధుల వెంట తిరిగి చెత్త సేకరించి బయట పడేస్తారన్నారు. అలాంటి పనులు గ్రామపంచాయతీ సిబ్బంది తప్ప మరెవరు చేయరన్నారు. గాంధీ జయంతి సందర్భంగా వారికి బట్టలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్. మాజీ కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, నాయకులు నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి విజేందర్, టిఎ శ్రావణ్ కుమార్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ దూరం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే 'మహిళా శక్తి'

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- కాటారంలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం
- మహాత్మా గాంధీ విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం

మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం కాటారం మండలంలోని కొత్తపల్లి వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. కాటారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పి కిరణ్ ఖరే ఆవిష్కరించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాటాడారు. మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంలో పెద్ద మైలురాయిగా నిలుస్తాయని అన్నారు. ఈ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ, స్థానిక ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడానికి దోహదపడతారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్యాంటీన్ల ప్రాముఖ్యత, మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధానాలు, మహిళా శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. జిల్లాలోని మహిళలు మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఓ అవినాష్, డీపీఓ నారాయణరావు, తహసీల్దార్, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.



పూల పండుగ ప్రారంభం



ఆటపాటలతో మహిళలు, యువతులు సందడి







నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర, సంస్కృతీ,సాంప్రదాయాలకు అద్దం పట్టే పూల పండుగ బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించారు. తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో రకరకాల పిండి వంటలతో గౌరి దేవిని పూజించడం ఆనవాయితీ. ఆడపడుచులందరూ ఒకేచోట చేరి, ప్రకృతిలో లభించే రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడేదే బతుకమ్మలను తరువాత వాటిని అందుబాటులో ఉన్న చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేస్తారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలయ్యే పూల పండుగ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి.

బతుకమ్మ అంటే....

బతుకమ్మ అంటే పూలతో కూడిన అమరిక అని అర్థం. వివిధ రకాల పూలతో కొన్ని వరసలు పేరుస్తారు. మధ్యలో పసుపుతో బొడ్డెమ్మను చేస్తారు. బొడ్డెమ్మను కొందరు దుర్గామాతగా కొలుస్తారు. బతుకు అంటే తెలుగులో జీవించే లేదా జీవితం, అమ్మ అంటే తల్లి అర్థం రెండు అర్థాలు కలిసేలా బతుకమ్మ అని అంటారు.

తొమ్మిది రోజులు ఇలా...

బతుకమ్మ వెడులల్లో భాగంగా తొలి రోజు ఎంగిలి పూలు, రెండవ రోజు అటుకుల, మూడవ రోజు ముద్ద పప్పు, నాలుగోవ రోజు నాన బియ్యం, ఐదోవరోజు అట్ల, అరవరోజు అలిగిన,ఎడవరోజు వేపకాయల, ఎనిమిదో రోజు వెన్నెముద్దల, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ పేరిట ఉత్సవాలు జరుగుతాయి.

గణపురం : గణపురం మండలంలో ఎంగిలి బతుకమ్మ వేడుకలను బుధవారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల ఆలయాలలో బతుకమ్మ ఆట పాటలతో కోలాటాలు వేస్తూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంగిలి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వీధిలైట్లు, డీజేలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయంలో పెద్ద ఎత్తున మహిళలు హాజరై ఎంగిలి బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు.

రేగొండ : గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో బుధవారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా గ్రామంలోని మహిళలు తీరొక్క పువ్వులతో ఎంతో నిష్టతో బతుకమ్మలు పేర్చి గ్రామ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుక మ్మ ఏర్పాట్లు చేసిన గ్రామ పంచాయతీ అధికా రులు, సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలి పారు.

మహదేవపూర్ : మండలంలోని కాళేశ్వరం తో పాటు అన్ని గ్రామాలలో బుధవారం నుండి ఎంగిలి పూల బతుకమ్మ పదవ తేదీ వరకు జరగనుంది తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మ సంబురాలుపూలపండగ బుధవారం నుంచే ప్రారంభం అయ్యాయి.

అశాంతి పాలనకు చరమగీతం : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

గత తొమ్మిదేళ్ల ప్రభుత్వంలో అశాంతి వాతావరణంలో గడిపామని, ప్రజలు మార్పు కావాలని కోరడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం కాటారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గారెపల్లిలో నిర్మించిన నూతనంగా నిర్మించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి దుద్దిళ్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్ జేసీ విజయలక్ష్మితో కలిసి ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. కాటారం సొంత మండలంలో మహాత్మా గాంధీ విగ్ర హాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆర్యవైశ్యులను మం త్రి శ్రీధర్ బాబు అభినందించారు. వైశ్యుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ఏ పని చేపట్టిన పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఆర్య వైశ్యుల కోసం, మండల వర్తక సంఘం కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల అభివృద్ధి కోసం కాటారం మండలం నుండి సుమారు 100 మంది మహిళలకు మంత్రి శ్రీధర్ బాబు సొంత ఖర్చులతో హైదరాబాద్‌లో ఉపాధి లో పది రోజులు శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. కాటారంలో సుమారు రూ.3కోట్లతో ఇండస్ట్రీ స్థాపించి మ హిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. రూ.4కోట్లతో ఐటిఐ భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు గా, ఇందుకు స్థల సేకరణ పూర్తైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జోన్ల నూతన కార్యదర్శుల కమిటీ ఎన్నిక

- జోన్ 1 కార్యదర్శిగా గడప శేఖర్
- జోన్ 2 కార్యదర్శిడి ఆకుదారి రమేష్





నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భవిష్యత్తు ప్రజా కార్మిక సమస్యల పై పోరాటానికి జోన్స్ కార్యదర్శులను ఎన్నుకున్నట్లు సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు భూపాలపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జోన్ల మహాసభలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజన్న పాల్గొని నూతన జోన్స్ కమిటీ కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జోన్ వన్ కార్యదర్శిగా గడప శేఖర్, కమిటీ సభ్యులుగా చిన్న రజాక్, ఎండి పెద్ద రజాక్, లింగయ్య, బిక్షపతి, వసంత, సుజాత, మహేందర్, గోవర్ధన్, ఓదెలు, నరేష్. లను జోన్ 2 నూతన కార్యదర్శిగా ఆకుదారి రమేష్, సభ్యులు బంగాళ లక్ష్మి రవి కుమార్, రజిత,రజిని, ఉషారాణి, సారయ్య,రోజా, బక్కమ్మ, స్వరూప, పెద్ద పోశం, ఎండి సుభాన్, ఓదెక్క, ఓదెలు, భారతమ్మ, మధునయ్య ఏకగ్రీవంగా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జోన్స్ కార్యదర్శులు మాట్లాడుతూ... పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసిన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇంటి నంబర్లు కేటాయించాలని, భూపాలపల్లి పట్టణంలో బీఈడీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజ్, లా కాలేజీల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. వంద పడకల ఆసుపత్రిలో ఆక్సిజన్ ఏర్పాటుతో పాటు, పాము,తేలు వ్యాక్సిన్‌లను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని అన్నారు. కార్డియాలజీకి, షుగర్‌కు సంబంధించిన పరికరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సింగరేణిలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులు నష్టపరిహారం చెల్లించాలని, దోమలు, కోతులు, కుక్కలు బెడద నుంచి ప్రజలకు రక్షణను కల్పించాలని కోరారు. డబల్ బెడ్ రూమ్‌లను తక్షణమే పంపిణీ చేయాలని,ఇందిరమ్మ ఇండ్ల కమిటీలలో పార్టీలకు అతీతంగా కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. బెల్ట్ షాపులను అరికట్టాలని, అర్హులైన వికలాంగులు, వితంతు, వృదులు పింఛన్లను, రిపోర్టర్లకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇండ్లు నిర్మిం చాలని కోరారు. సీనియర్ జర్నలిస్టులైన ప్రభాకర్, రాఘవులు కుటుంబాలను ప్రభుత్వమే బాధ్యత వహించి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. భూపాలపల్లికి రైల్వే మార్గాన్ని, సింగరేణి, జెన్కో ఆధారిత పరిశ్రమలైన బొగ్గు శుద్ధి కర్మాగారం, ఎరువుల కర్మాగారం సిమెంటు కర్మాగారం ఏర్పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్ల్ మార్క్స్ కాలనీ, జవహర్‌నగర్ కాలనీ, రాజీవ్ నగర్, బాంబుల గడ్డ, సిఆర్‌నగర్, శాంతినగర్, వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు. భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఎలాంటి సమస్యనైనా జయించొచ్చు

- కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఖాజా

నవతెలంగాణ-భూపాలపల్లి



మహాత్మాగాంధీ చూపిన అహింసా, శాంతి మార్గం ద్వారా ఎలాంటి సమస్య నైనా జయించొచ్చని కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి గన నివాళులర్పించారు. అనంతరం ఏవో ఖాజా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధు డు, అహింస సిద్ధాంత పితామహుడు మహాత్మా గాంధీ ఆదర్శాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. ప్రధానంగా, అహింసా సిద్ధాంతాన్ని, స్వచ్ఛతా ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా గాంధీ విశేషంగా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. గాంధీ ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సూచిం చారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



జాతిపిత మహాత్మాగాంధీ చూపిన బాట అనుసరణీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. గాంధీ చిత్రపటానికి అధికారులతో కలిసి ఎస్పీ పూలమాలలు వేసి, నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించిన ఘనత గాంధీదేనన్నారు. ప్రతి ఒక్కరూ సహనం, ఓర్పుతో ఉంటే సమాజమంతా శాంతియుతమవుతుందని, ప్రతిఒక్కరూ మహా త్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుం దన్నారు. ఓఎస్‌డి బోనాల కిషన్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, ఆర్ఎస్ఐ శివ, సీసీ ఫసియొద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

నవతెలంగాణ-భూపాలపల్లి



మహాత్మా గాంధీ 155 జయంతిని పురస్కరించుకొని బుధవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు కమిషనర్ రాజేశ్వరరావు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ ముంజల రవీందర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి. సునీల్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వై. అశోక్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ నారాయణ హైస్కూల్‌లో గాంధీ జయంతి

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్ లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గాంధీ జయంతి నాడు, మన గత తప్పిదాల నుండి పాఠాలు నేర్చుకుని, మంచి భవిష్యత్తు కోసం కృషిచేయాలన్నారు. అనంతరం కరస్పాండెంట్ భానుచందర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేషాలు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రవి, ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మునిసిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి



నవతెలంగాణ-భూపాలపల్లి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా హి సేవ 2024 స్వభావు స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. చీపురుతో మున్సిపల్ కార్యాలయ ఆవరణం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భూపాలపల్లి పట్టణంలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికులు నడిచే దేవుళ్లని కొనియాడారు. అందరి ఆరోగ్య బాధ్యతలు వారే మోస్తున్నారన్నారు. పరిశుభ్రతకు మనవంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించగలిగిన వారమవుతామన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్త ఉంచాలని, ఇళ్లలోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలన్నారు. ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 22 వ వార్డు కౌన్సిలర్ ముంజల రవీందర్ , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ , జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వై అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం ఈనెల 7 వరకు సర్వే

- వివరాలు పక్కాగా సేకరించాలి
- జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్, మెడికల్ శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని, బహుళ ప్రయోజనాలు చేకూర్చే లక్ష్యంతో ప్రభుత్వం డిజిటల్ కార్డులు జారీచేసే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్‌ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల గుర్తింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వర్తించాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. అక్టోబర్ 3 నుంచి 7 వరకు అయిదు రోజుల పాటు జరిగే ఈ సర్వే ప్రక్రియని క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతీఇంటికి వెళ్లి కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి నమోదు చేయాలని సూచించారు. ఇందుకోసం నోడల్ అధికారులను, కో-ఆర్డినేషన్ అధికారులను, క్షేత్ర స్థాయి లో వివిధ శాఖల అధికారులతో బృందాలను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియ కోసం జరిగే ఈ సర్వేను పకడ్బందీగా, పక్కా కార్యాచరణతో ప్రతీ అధికారి ముందుకు వెళ్లాలని, కుటుంబ సభ్యుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎంపిక చేసిన కుటుంబాలకి సంబందించిన పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరినీ ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘణపురం



17 సెప్టెంబర్ నుండి 02 అక్టోబర్ 2024 వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో.. పచ్చదనం పరిశుభ్రత, డ్రైనేజీ శుభ్రపరచుట, దోమల నివారణ చర్యలు, తడి చెత్త పొడి చెత్త సేకరణ మొదలగు వివిధ కార్యక్రమాలలో మన గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు భాగస్వాములు అవుతున్న సందర్భంగా బుధవారం వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జలంధర్‌రెడ్డి, కే మిడీ బిక్షపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కారొబార్ బోయిని సురేష్‌కుమార్, పాల సెంటర్ చైర్మన్ మేడ తిరుమలయ్య, రమేష్ , ఏదునూరి వీరన్న , బోయిని స్వామి , ఇటుకల యాదగిరి, ముత్యాల జాంగిర్ , బంద్రు సత్తయ్య , చెన్నూరు మల్లేశం అంగన్వాడి టీచర్స్ ,ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్ల నరసింహులుకు ఘన నివాళులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న నల్ల నరసింహులు విగ్రహం వద్ద జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కారక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, నల్ల నరసింహులు మనవడు డాక్టర్ శ్రీనివాస్, పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు భోగ రాం దయాకర్, చేనేత సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామల పరమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నాయకత్వం వహించిన వారిలో అతిపిన్న వయసు నల్లా నరసింహులుదన్నారు. నల్ల నరసింహులు విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించి గౌరవించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జనగామ పోపా ఉపాధ్యక్షులు ఏల జనార్ధన్ కాముని శ్రీనివాస్‌బాబు, కార్యదర్శి మదాసు యెల్లయ్య, మచ్చ బాలనర్సయ్య, మంగళంపెల్లి జనార్ధన్, దేవరుప్పుల మండల కాంగ్రెస్ చేనేత సెల్ అధ్యక్షులు, నల్ల యాదగిరి, కలకుంట్లచంద్రశేఖర్, పాము గోపి తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు స్ఫూర్తితో పద్మశాలీలు హక్కుల కోసం ఉద్యమించేందుకు ముందుకు సాగాలని పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు. నల్ల నరసింహులు జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో బస్టాండు సమీపంలో గల నల్ల నర్సింహులు విగ్రహ ఏర్పాటు వద్ద నల్ల నర్సింహులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల నరసింహులు పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల కోశాధికారి కూరపాటి సుదర్శన్, నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్, బైరు భార్గవ్, డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, సునీల్, రమేష్, కపాకర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నల్ల నరసింహులు పోరాట స్ఫూర్తి తెలంగాణ ప్రాంతానికి ఆదర్శమని సిపిఐ ఎంఎల్ లిబషన్ జిల్లా కార్యదర్శి జి సాంబయ్య అన్నారు. నల్ల నరసింహులు జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత : ఆర్టీసీ డీఎం స్వాతి

నవతెలంగాణ-జనగామ



పరిశుభ్రత విషయంలో ప్రతిఒక్కరు బాధ్యత వహించాలని , పరిశుభ్రమైన సమాజనిర్మాణమే దేశ ప్రగతికి మూలమని ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరిం చుకుని జేవీవీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్ర జీవనం ఆరోగ్య సమాజం అవగాహనా కార్యక్రమాన్ని స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో జెవివి జిల్లా అధ్యక్షులు రవీందర్ అధ్యక్షతన నిర్వహించగా డీఎం మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణంలో ఇలాంటి కార్యక్రమాలు పెట్టడం, ప్రయాణికులకు అవగాహన కల్పించడం అభినందనీయమం అన్నారు. డిఆర్ వంశీ మాట్లాడుతూ ప్రతిఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటుగా పబ్లిక్ ప్రదేశాలను కూడా శుభ్రంగా ఉంచడం మన కర్తవ్యంగా భావించాలన్నారు. ఈ సందర్భంగా జనగామ ఆర్టీసీ బస్టాండ్ లో పనిచేస్తున్న 9 మంది స్వచ్ఛకార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేవీవీరాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా గౌరవాధ్యక్షులు సాంబరాజుయాదగిరి, ప్రధాన కార్యదర్శి ఉమాదేవి, మర్రెడ్డి, చంద్రశేఖర్‌రావు ,లక్ష్మణ్, జీవీవీ బాధ్యులు బాల రాజు, సత్తయ్య, కృష్ణ శ్రీనివాసచారి, శారద అంజనేయాచారి, విజయ్‌లు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

సంక్షేమ పదకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్, జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి లు విమర్శించారు. పాలకుర్తి మండలంలోని మంచిపప్పులలో సీపీఐ(ఎం) శాఖ మహాసభ నిర్వహించగా మహాసభల సూచికగా సీపీఐ(ఎం) జెండాను అబ్బాస్ ఆవిష్క రించారు. అనంతరం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు పార్టీ గ్రామకమిటీ కార్యదర్శి బాణాల వెంకన్న అధ్యక్షత వహించగా వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి సాధారణ ప్రజల జన్‌ధన్ ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని వారు ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేక మంది పెద్దలు దేశం విడిచి పారిపోయారని విమర్శించారు. ఒకవైపున ధరలు విపరీతంగా పెరుగుతున్నా అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ రంగసంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఉండడానికి ఇల్లు లేక చేతినిండా పనులు దొరకక అద్దె ఇళ్లల్లో ఉంటూ అనేక అవమానాలు పేద ప్రజలు భరిస్తున్నారని ప్రతి పౌరుడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు కల్పించాలని భారత రాజ్యాంగం స్ఫూర్తిని పాలక వర్గాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు.

దేశంలో బీజేపీప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను పెంచి నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి శ్రద్ధచూపడం లేదన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తూ, జమిలీ ఎన్నికలపేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసే పద్ధతి తీవ్రతరం చేస్తుందన్నారు.రాష్ట్రప్రభుత్వం ప్రారంభంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నప్పటికీ ప్రస్తుతం తన పద్ధతి మార్చుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్, జిల్లాకమిటీ సభ్యులు సుంచు విజయేందర్, చిట్యాల సోమన్న, ఎండి షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు శివ, పార్టీ నాయకులు మాసంపల్లి నాగయ్య, ఎండి.శంషొద్దీన్, నక్క యాకయ్య, వేల్పుల నరేష్, రజిత, లక్ష్మి, యాకమ్మ, మైసమ్మ, మాధవి, ఎల్లయ్య, వెంకన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మంచుప్పుల నూతన గ్రామ కమిటీ ఎన్నిక

మంచుప్పులలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలో నూతన గ్రామ కమిటీ కార్యదర్శిగా బాణాల వెంకన్న ఎన్నికయ్యారు. కాకర్ల ప్రవీణ్, సోమ నరసయ్య, మొత్కుపల్లి యాకలక్ష్మి, పాలడుగు యాదమ్మ శాఖ సెక్రటరీలు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఘనంగా ప్రారంభమైన పూలపండుగ







నవతెలంగాణ-జనగామ

తెలంగాణలో మహిళలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉత్సాహంగా నిర్వహించే బతుకమ్మ (పూల) పండుగ బుధవారం ప్రారంభమైంది. తొమ్మిది రోజులపాటు అత్యంత పవిత్రంగా గౌరమ్మను పూజించి కొలిచేందుకు నిర్వహించే బతుకమ్మ పండుగ మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ అని చెప్పవచ్చు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈ పండుగను పురస్కరించుకొని బుధవారం మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.....అంటూ పట్టణాలతో పాటు గ్రామాలలో వాడవాడనా బతుకమ్మ పండుగను నిర్వహించారు. ప్రధానంగా జనగామ పట్టణంలోని ధర్మకంచ కురుమవాడ బస్టాండ్ ఏరియా మిషన్ కాంపౌండ్ ఎస్ రెడ్డి నగర్ కాలనీ గుండ్ల గడ్డ గిర్నిగడ్డ అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాలలో మహిళలు బతుకమ్మలను ఒకవద్ద చేర్చి ఆటపాటలతో అలరించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో మహిళలు ఆడుతున్న బతుకమ్మ సంబరాల్లో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకలజమున బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. పేరుతోపాటు కౌన్సిలర్లు ఆయా పార్టీల మహిళా సంఘాల నాయకురాలు పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో మునిగిపోయారు.

ఊరూరా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

పాలకుర్తి : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా బతుకమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం పల్లెలన్నీ పూల సింగిడితో బతుకమ్మలతో సందడిగా మారాయి. తొర్రూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మలతో పల్లెలన్నీ సందడిగా మారాయి. తీరక్క పూలతో బతుకమ్మను పేర్చి పసుపు కుంకుమతో గౌరమ్మను ప్రతిష్టించిన మహిళలు చెరువు గట్ల మైదానాల వద్ద గ్రామాల ప్రధాన కూడళ్ల వద్ద డీజే పాటలతో ఆటపాటలతో సందడి చేశారు. ప్రకృతి తో పూచే పూలను పూజించి గౌరీదేవిగా ఆరాధించడం తెలంగాణ సంస్కృతికి స్ఫూర్తిగా నిలిచింది. తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఎంగిలిపూల బతుకమ్మల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, ఎం.లింగారెడ్డిల ఆధ్వర్యంలో భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో చెరువు మైదానాల వద్ద విద్యుత్ దీపాల ను ఏర్పాటు చేశారు. అకాల వర్షం కారణంగా మహిళలకు నిరాశే మిగిలింది.

బచ్చన్నపేట : మండలంలోని 26 గ్రామాలతో పాటు మేజర్ గ్రామపంచాయతీ అయిన పట్టణ కేంద్రంలోని వివిధ వార్డులలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో హనుమాన్ గుడి ఎదురుగా, శివాలయం వద్ద, అలాగే ఫస్ట్ వార్డ్ భక్త మార్కండేయ ఆలయం సమయంలో పెద్దఎత్తున బతుకమ్మ ఏర్పాటు చేసి మహిళలు ఆటలు పాటలు పాడారు. ఈ సందర్భంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు పురస్కరించుకొని పలువురు నాయకులు మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

సామాజిక అసమానతలపై రాజీలేని పోరాటాలు

- ఘనంగా 26 ఏళ్ల కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్



నవతెలంగాణ-జనగామ

సామాజిక అసమానతలపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్ అన్నారు.బుధవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 26 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రం పోలీస్ కంట్రోల్ వద్ద ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన, జెండాను జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం ఆవిష్కరించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్ మాట్లాడుతూ కుల వివక్షత అంటరానితనంకు వ్యతిరేకంగా సామాజిక, ఆర్థిక, అంతరాలకు వ్యతిరేకంగా కేవీపీఎస్ రాజీలేని పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. కుల వివక్షత నిర్మూలనకై 1998 అక్టోబర్ 2న ఆవిర్భవించిన కెవిపిఎస్ దళిత బడుగు పీడిత వర్గాల ఐక్యతకై పనిచేస్తుందని అన్నారు. రాజ్యాంగంలో 14వ అధికరణ నుండి 23 వరకు దళితుల సామాజిక ఆర్థిక అసమానతలను నిర్మూలించే అధికరణలు ఉన్న దేశంలో నేటికీ అంటరానితనం అన్నిరకాల వివక్షలు దళితులపై కొనసాగుతున్నాయని అన్నారు. నేటికీ దళితులను వెట్టిచాకిరి, బలవంతపు చాకిరి వెలివేతలు భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారని అన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులు చట్టంలో ఉన్న అధికరణలను చిత్తశుద్ధితో అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, గడ్డం యాదగిరి, సహాయ కార్యదర్శి జనగామ పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్ కుమార్, బచ్చన్నపేట మండల నాయకులు గంధమాల మనోహర్, ఎండి హత్యా సుల్తానా, కర్ర రాములు, గడ్డం చంద్రకళ, ఎర్ర కనకరాజులు పాల్గొన్నారు.



లింగాలఘణపురం : మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ 26 వసంతాల బుధవారం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య అధ్యక్షతన కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే అంశాల పైన లక్ష్యం పైన పనిచేస్తుందన్నారు. 1998 అక్టోబర్ 2 ఏర్పడింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కులవివక్ష అంటరానితనం వందలాది గ్రామాల్లో కార్యకర్తలచే సర్వేలు అధ్యయనాలు నిర్మించి సుమారు 128 రకాల కులవ్యక్షలు వెలికి తీసిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారీగా పోరాటాల నిర్వహించి జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘనత కేవీపీఎస్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో అతియా సుల్తానా మబ్బు శేఖర్ మబ్బు పరుశరాములు తిపారపు లావణ్య, దుక్కిపాటి మేరీ, మేడ శోభ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

మహాత్మా గాంధీ కి అవమానం !

- యదేచ్ఛగా మద్యం, చికెన్ విక్రయాలు

నవతెలంగాణ-పాలకుర్తి

జాతిపిత మహాత్మా గాంధీ కి అవమానం జరిగింది. అక్టోబర్ 2న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు మద్యం దుకాణాలను బంద్ చేస్తాయి. మాంసం నిషేధం. గాంధీ జయంతి సందర్భంగా మద్యం, మాంసం నిషేధం ఉన్నప్పటికీ ఎస్ హెచ్ గా నిబంధనలను ఉల్లంఘించి మహాత్మా గాంధీకి అవమానం జరిగే విధంగా మద్యం ఏరులై పారింది. మాంసాన్ని యదేచ్ఛగా విక్రయించారు. అహింసా మార్గంతో క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న గాంధీ జయంతి సందర్భంగా మద్యాన్ని, మాంసాన్ని కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి.

ఎర్రజెండా రాజ్యంలో పేదల బతుకుల్లో మార్పులు

- సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్



నవతెలంగాణ-జనగామ

ఎర్రజెండా రాజ్యం వస్తేనే పేదల బతుకులు మారతాయని సీపీఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్ లు అన్నారు. బుధవారం జనగామ మండలం అడవికేషపురం గ్రామ సీపీఎం శాఖ మహాసభకి లక్ష్మయ్య అధ్యకతన జరిగిన మహాసభ కి ముఖ్య అతిది గా సీపీఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ జిల్లా కమిటీ సభ్యులు పోత్కానూరి ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. సమాజంలో అర్థక సమానత్వం ప్రజలకి అందాలంటే అది కేవలం ఏరాజెండా కమ్యూనిస్ట్ లతోనే సాధ్యం అవుతుందన్నారు. ఎర్రజెండా అధికారం ఉన్న దేశాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అక్కడ ప్రజలకు సమానమైనటువంటి అవకాశాలు సమానమైన విద్య వైద్యం అందుతుందని తెలిపారు. కానీ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 70సంవత్సరాలు అవుతున్న ఇంకాఎక్కువ కులం తక్కువ కులం, ఉనోడు లేనోడుఅనే తేడాలు ఉన్నాయ న్నారు. రోజుకి ఒక్క పూట అన్నంతిని, రెండు పూటలా తినకుండా ఉంటున్న ప్రజలు ఈ దేశంలో ఉన్ననారన్నారు. ప్రపంచ దేశాలు అభివధిలో పోటీ పడుతుంటే భారతదేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం కులాలు మతాలు పిండం ముడత్వం అని ప్రజలని మూఢనమ్మకాల వైపు తీసుకపోతున్నాడు అని విమర్శించారు. దేశంలో రోజు రోజుకి హత్యలు, హత్యాచారాలు పెరిగిపోతున్నాయి అన్నారు. వీటిన్నిటికీ కారణందేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వమే అని మండి పడ్డారు. దేశంలో నిరుద్యోగం మరింత పెరిగిపోతుంది అన్నారు.

ఒక్క సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా మోడీ అధికారం లో కొచ్చినప్పటి నుండి 10సంవత్సరాలకు 20కోట్ల ఉద్యోగాలు అక్కడ ఇచ్చిండ్లో ప్రజలకి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వారంగా ఆస్తులన్నీ అమ్ముకుంటున్నారని మండ్డి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. గ్రామ సర్పంచ్ ల పదవికాలం అయిపోయిన్నపటి నుండి గ్రామాలల్లో పాలనా కొంటుపడిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించి, ప్రజలకి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలుచ్చేయాలని లేని యోడల ప్రజలను సమీకరించి సీపీఎం ఎర్రజెండా ఆధ్వర్యం లో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

అనంతరం సీపీఐ(ఎం) నూతన శాఖను అనుకోవడం జరిగింది. కార్యదర్శిగా కొడిమల్ల ప్రభాకర్‌రెడ్డిని సభ్యులు ఎకగ్రీవంగా అనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు ధర్మబిక్షం గుండెల్ లిరాజు మల్లయ్య యాదగిరి లక్ష్మి వెంకటలక్ష్మి నర్సయ్య సభ్యులు తదితర్లు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి గాంధీజీ కృషి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్వేచ్ఛ, సమానత్వం కోసం బ్రిటిష్ పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన పూజ్యనీయులు బాపూజీ మహాత్మా గాంధీ అని, ఆ మహనీయుని అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని అదనపు కలె క్టర్ పింకేశ్‌కుమార్‌అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 155వ మహాత్మా గాంధీ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. జిల్లా అధికారులు, సిబ్బంది తో కలిసి అదనపు కలెక్టర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమానత్వం, శాంతి కోసం గాంధీజీ చేపట్టిన పోరాటాలు,సిద్ధాంతాలు మనకు ప్రేరణగా నిలిచాయన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, ఆనాడు గాంధీజీ కన్న కలలు సాకారం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రవీందర్, వ్యవసాయశాఖ అధికారి రామారావు నాయక్, విద్యాశాఖ అధికారి రాము, పశుసంవర్థక శాఖ అధికారి రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ...

జనగామ కలెక్టరేట్ : గాంధీ జయంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ పార్క్ బస్టాండు రహదారిపై ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ లా, మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, మోర్తాల ప్రభాకర్, మోటె శ్రీనివాస్, బడికే కష్ణస్వామి, తుపాకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచంద్రం, మహిళా విభాగం ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రము లో గాంధీజీకి విగ్రహానికి మండల అధ్యక్షులు జీడిగం బిక్షపతి, గౌరవ అధ్యక్షులు రామిని సత్తయ్య, కోశాధికారి నాగబండి శివశంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు బెజుగం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మా శెట్టి వేణుగోపాల్, కోశాధికారి దిడిగం సుధాకర్, కార్యదర్శి బుక్క రమేష్ పులమాలలు వేసి గాంధీ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు దిడిగం కనుకయ్య ,తుమ్మలపల్లి శివకుమార్, గోలి సతీష్, బుక్క శేఖర్ , జీడిగం శ్రీనివాస్, బెజగం రాజేందర్ ,జీడిగం రవితేజ, ములుగు రాజు సాయి తదితరులు పాల్గొన్నారు.



నర్మెట్ట : మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీల జయంతి వేడకల సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రంగు మురళి, ధరావత్ రాజు నాయక్ , బైరవని ఆంజనేయులు, జాంగిర్, మెతుకు సిద్దులు, బుచ్చాల కొమురెల్లి, ముదిగొండ ప్రభాకర్, పాతూరి నారాయణరెడ్డి, కపిల్ సదాచారి పాల్గొన్నారు.

బచ్చన్నపేట : గాంధీజీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో చౌరస్తాలో గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నూకలబాల్‌రెడ్డి, మహాత్మా చారి, మండల కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాలకుర్తి : గాంధీజీ జయంతిని పురస్కరించుకొని బుధవారం పాలకుర్తి గ్రామపంచాయతీ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌లు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరమనేని యాకాంతారావు, గుగ్గిళ్ళ ఆదినారాయణ,గోనె మహేందర్,చిలువేరు కృష్ణమూర్తి, కమ్మగాని నాగన్నగౌడ్, భైకాని ఐలేష్ యాదవ్, గాదపాక భాస్కర్ , లావుడియా భాస్కర్‌నాయక్, బండిపెల్లి మనమ్మ, నాయకులు గాదెపాక ఎల్లయ్య, పెనుగొండ రమేష్, ఎడెల్లి సోమల్లయ్య, మామిండ్ల ఫోనెక్స్ యాకయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారంతహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ







తహశీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

లింగాలఘణపురం : గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దామని ఎంపిడివో జలంధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహాని కి, ఎంపిడిఓ కార్యాలయంలో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ మేడ తిరుమలయ్య ,వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కుందారం కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాం ధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వంగ నాగరాజు, బిట్ల బాబు, దారంఅశోక్, అబ్బసాయులు, గంగాపురం నరసింహులు, మైస రాములు, చిర్ర నర్సయ్య, కూకట్ల రాజు, బైరు శ్రీకాంత్, బీసు రమేష్ పాల్గొన్నారు.

కష్టకాలంలో ప్రజలను ఆదుకునేది కమ్యూనిస్టులే
సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న



నవతెలంగాణ-మరిపెడ

ప్రజలకు ఏ కష్టం వచ్చినా కష్టకాలంలో ప్రజలను ఆదుకునేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న అన్నారు. బుధవారం తాళ్ల ఊకల్ గ్రామంలో పుల్లూరి దేవయ్య ఇంటి ప్రాంగణంలో జరిగిన సీపీఐ(ఎం) తాళ్ళ ఉకల్ గ్రామ శాఖ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజన్న మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఏకష్టం వచ్చినా ఆదుకునేది కమ్యూనిస్టులేనని, అధికారం ఉన్నా లేకపోయినా ప్రజలు అంటిపెట్టుకొని ఉండేది కమ్యూనిస్టులేనన్నారు. ప్రపంచవ్యాప్తంగా వామపక్ష వెల్లువ మళ్లీ వస్తుందని, దేశంలో కూడా ప్రజలు వామపక్షాల వైపు చూస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో మరిన్ని పోరాటాలు చేసేందుకు వామపక్షాలకు అవకాశం వస్తుందని అందులో సీపీఐ(ఎం) ప్రధాన భూమిక పోషించాలన్నారు. భవిష్యత్తు పోరాటాలకు సీపీఐ(ఎం)కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేడు జరగబోయే తాళ్ల ఉకల్ గ్రామ శాఖ మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

నష్టపోయిన పేదలకు పరిహారం చెల్లించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కురవి



మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో చెంచు కాలనీ, డబల్ బెడ్ రూమ్ ఇళ్ళను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ కురవి మండల కేంద్రంలో గత భారీ వర్షాలకు డబల్ బెడ్ రూములు, మరికొన్ని గ్రామాల్లోని వివిధ వార్డులలో తడిసిపోయిన బియ్యం, బట్టలు, సామాన్లు నష్టపోయిన వారికి రూ.16,500 కిట్లు ఇస్తానని నేటికీ కురవి మండల కేంద్రంలోని వారికి అధికారులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయటం జరుగు తుందని . ఇప్పటికైనా గత వర్షాలకు నష్టపోయిన కుటుంబాలకు వెంటనే కిట్లు అందజేయాలని కోరారు. అదే విధంగా డబల్ బెడ్ రూమ్ కాలనీలో రోడ్లు మొత్తం కూడా బురదమయంగా ఉన్నాయని, మొరం తోలించాలని రోడ్లు బాగు చేయాలని, స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యల మీద అధికారులు స్పందించనెడల నష్టపోయిన ప్రజలతో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామన్నారు. గ్రామంలోని ముత్యాలమ్మ కుంట రోడ్డు తెగిపోవడం వలన కట్ట కూడా తెగే అవకాశం ఉందని, కావున తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, గంధసిరి జ్యోతిబసు, ఆగయ్య, మల్లమ్మ, చుక్కమ్మ, రమాదేవి, లత, రమ్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల తప్పిదంతోనే అట్టడుగున మండల అభివృద్ధి
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురెళ్ళ సతీష్



నవతెలంగాణ - ఇనుగుర్తి

బీఆర్ఎస్ నాయకుల తప్పిదంతోనే ఇనుగుర్తి మండల అభివృద్ధి అట్టడుగున ఉందని రాబోయే స్థానిక ఎన్నికల పబ్బం కోసం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కల్లబొల్లి మాటలు మానుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ మాట్లాడారు. ఇనుగుర్తి మండలాన్ని ఏర్పాటు చేయాలని ఆనాడు అఖిలపక్ష పార్టీ నాయకులు జేఏసీ కూటమిని ఏర్పాటు చేసుకుని మండలం ఏర్పాటు కొరకు ఉద్యమాలు చేశారన్నారు. ఉద్యమ సమయంలో మేజర్ గ్రామపంచాయతీ ఇనుగుర్తి నుండి రాజకీయంగా అట్టడుగు అవుతాననే ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అరకొరగా వివిధ గ్రామాల ఎంపీటీసీలతో సంతకాలు చేయించి మండలాన్ని గెజిట్‌గా నమోదించి ఏర్పాటు చేశారన్నారు. అప్పటి అధికార పార్టీ నాయకులు ఇనుగుర్తి లో కలువబోమని కోర్టు ద్వారా స్టే తీసుకురావడం విడ్డూరంమన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు రావడంతో శంకర్ నాయక్ కు ఇనుగుర్తి ప్రజలు బుద్ధి చెప్పి మురళీనాయక్ గెలిపించుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధి కొరకు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, తమ్మడపల్లి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, వల్లముల మురళి, నాగేల్లి సుధీర్, నారాయణ, ఐలయ్య ,అజయ్, వెంకన్న ప్రశాంత్, చెందర్, చరణ్ వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

మరిపెడను పారిశ్రామిక ప్రాంతంగా అభివద్ధి చేస్తాం..
విద్యావేర్బల్ కంపెనీ చైర్మన్ ప్రసాద్
మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ..



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడను పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని విద్యావేర్బల్ కంపెనీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ కె.శ్యాంప్రసాద్ అన్నారు. బుధవారం మరిపెడ కంపెనీలో పేద మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ కె.శ్యామ్ ప్ర సాద్, విద్య, తహసిల్దార్ డి.సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పాల్గొనగా ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ మాట్లాడుతూ కంపెనీ మీద కొంతమంది చేస్తున్న ఆరోపణలు కొన్ని వాస్తవమే అయినప్పటికీ దానిని నివారించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అంతేగాక ఈ ప్రాంతంలో రైతులందరిని ప్రోత్సహించి వారందరికీ సీడ్స్, ఫెస్టిసైడ్స్ ఇచ్చి పంటలు పండే విధంగా కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ప్రజల ప్రాణాలకు నష్టం లేకుండా చేసినప్పుడే కంపెనీ ప్రగతి పథకం ద్వారా పేదలకు సహాయక కార్యక్రమాలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, జీఎం రాకేష్, కంపెనీ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లను చేశారు. మునగలవీడు, ఎర్రబెల్లిగూడెం, పంచా యతీ కార్యదర్శులు మగ్గు, శివరాత్రి మురళి బతుకమ్మ ఏర్పాట్ల స్థలాలలో లైట్లు, డీజేలు బుధవారం నిర్వహించారు ఈసందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామాల్లో సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు బతుకమ్మ ఆటలాడుకునేందుకు ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో స్థలాన్ని శుభ్రం చేసి లైట్లు ఏర్పాటు చేసి డీజేలు ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ సంప్రదాయబద్ధంగా మహిళలు కోలాటాలు ఆడుకునేందుకు గ్రామపంచాయతీ సిబ్బందితో ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజుయాదవ్, సిబ్బంది ఆయా గ్రామాల కారోబార్‌లు, ఫీల్డ్ అసస్టెంట్లు, ఎలక్ట్రిషన్లు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణం
ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



రక్తం ఒకరి దానం అయితే మరొకరికి ప్రాణం అవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించి దాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న ఘనపురపు అంజయ్య , డౌలాగర్ శంకర్ , కాళోజీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డోలి సత్యనారాయణ, అధ్యక్షులు వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, ముఖ్య సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పీవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-బయ్యారం:

దేశంలోని ప్రజలను రెచ్చగొట్టి కులమతాల మధ్య బీజేపీ ప్రభుత్వం చిచ్చు పెడుతుందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం మండలంలోని బుడగ జంగాల కాలనీ శాఖ 8వ మహాసభ నిడికొండ చంటి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గమని, కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్య చీలికలు తీసుకువచ్చి విధ్వంసాలను రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తున్నదన్నారు. దేశంలో ప్రజలు ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత పాలన తీసుకురావడానికి బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ఈవిధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో మీనవేషాలు లెక్క వేస్తుందని, ప్రధానంగా రైతు రుణమాఫీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, ఇచ్చిన హామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన కోరారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవల పిల్లలని ఆర్ఎస్ఎస్ ఆదేశాల మేరకు మైనార్టీలపై, బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో బిజెపికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా ముందుకు తీసుకుని ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈమహాసభలో నూతన కార్యదర్శిగా సిరిగిరి శ్యాంసుందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈమహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు, నాయకులు ఎస్.మారయ్య, అండ్ మారప్ప, అంగిరేకుల నాగేశ్వర్‌రావు, శ్యాంసుందర్, వెంకటేష్, బొబ్బిలి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత బడుగు పీడిత వర్గాల ఐక్యతకై కేవీపీఎస్ పనిచేస్తుంది

జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి
26వ వసంతాల ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

దళిత, బడుగు, పీడిత వర్గాల ఐక్యత కోసం కేవీపీఎస్ పని చేస్తుందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారంకుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) 26వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ సెంటర్‌లో కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ చేసిన దుడ్డేలా రామ్మూర్తి అనంతరం మందుల మహేందర్ అధ్యక్షతన జరిగిన సభలో రామ్మూర్తి మాట్లాడారు. అంటరానితనం, దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు అరికట్టేందుకు సామాజిక, ఆర్థిక, సమానత్వసాధన, కుల వివక్ష నిర్మూలనకై 1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. కేవీపీఎస్ ఆశయాలు, లక్ష్యాల కోసం పనిచేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు చీపిరి యాకయ్య అలువాల ఆనంద్, మందుల మహేందర్, మచ్చ వెంకన్న, దైద సురేంద్రనాథ్, శేషం ప్రశాంత్, నాగేల్లి సురేష్, సోమారపు ఎల్లయ్య, పూల బాబురావు గొట్టిపాటి జావిద్, పులిబుజ వెంకన్న, అరకల జోసెఫ్‌లు పాల్గొన్నారు.



సామాజిక ఉద్యమాల రథసారథి కేవీపీఎస్
జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య

మరిపెడ:

సామాజిక ఉద్యమాల రథసారథి కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) అని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో మరిపెడ, సీతారాంపురం, మండలంలోని అబ్బాయి పాలెం, గాలివారిగూడెం, ఎడ్జెర్ల, వెంకంపాడు, తదితర గ్రామాలలో కేవీపీఎస్ 26వ వసంతాల ఆవిర్భావ సందర్భంగా కేవీపీఎస్ జెండాలను ఆవిష్కరించారు. అబ్బాయిపాలెం గ్రామంలో జరిగిన సభలో లచ్చయ్య మాట్లాడుతూ అంటరానితనం మహా నేరమని గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో 1998 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆత్మగౌరం, సమానత్వం, కుల నిర్మూలనే లక్ష్యంగా కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. కేవీపీఎస్ పోరాటాల ఫలితంగా



అనేక హక్కులను సాధించుకున్నామని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మనువాదులు పెట్రేగి పోతున్నారని, మనువాదాన్ని మట్టుపెట్టాలని, సామాజిక న్యాయం దక్కాలని కేవీపీఎస్ దేశ వ్యాప్తంగా అన్ని దళిత సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ గౌరవ అధ్యక్షులు మల్లెపాక విజయ్, మండల ప్రధాన కార్యదర్శి తప్పట్ల విజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపి రమేష్, కేవీపీఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, బాష్పంగు వికాస్, స్వామి, మండల సహాయ కార్యదర్శి చింతా వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కోశాధికారి జనక సైదులు, వ్యవసా కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి జినక ఎర్ర వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జిన్న ప్రసాద్, జినక ఉదయ్, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు జినక రామ్మూర్తి, తదితరులు ఉన్నారు.

బాపూజీ ఆశయాలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలి



గాంధీజీ జయంతి సభలో వక్తలు

నవతెలంగాణ-మహబూబాబాద్

అహింసా పరమో ధర్మ అంటూ భారతదేశ స్వాతంత్ర్యం సాధించిన బాపూజీ ఆశయాలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపెల్లి రవీందర్‌రావులు అన్నారు బుధవారం కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్యే, ,ఎమ్మెల్సీ కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ మహాత్ముల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను జరుపుకోవడం ద్వారా వారు చేసిన సేవలను ఎప్పటికీ స్మరించుకోవచ్చున్నారు,. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత దేశానికి అత్యున్నతమైన పేరు ఉందని అందులో గాంధీజీ చూపిన మార్గాలు ఎందరికో ఆదర్శప్రాయమని, ఆయన జీవన ప్రమా ణాలు, మార్పు, నీతి, నిజాయితీ, శాంతి, అహింస, ఆయన జీవితమే ఒక మెసేజ్ గా సిద్ధాంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు, అంతకు ముందు మహబూబాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈజయంతి వేడుకలలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మో హన్ రెడ్డి , వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



ఐఎన్‌టీసీ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం:

కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీసీమండల కార్మిక విభాగం అధ్యక్షునిగా బొమ్మగంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా బరిగల ఉపేందర్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఈసందర్భంగా బుధవారం నియామక పత్రం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలను అమలు చేసే బాధ్యతను తీసుకోవాలని, మండలంలోని ప్రతి గ్రామంలో కమిటీలను నియమించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్ చాగర్లమూడి భాస్కరరావు, మాందాటి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, వెంకటపతి, పుల్లూరి బాలరాజు, చెరుకుపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల ప్రణాళిక

నవతెలంగాణ-కురవి

మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీలోని ఘనంగా నిర్వహించారు. .గ్రామపంచాయతీలోని జరిగిన ఉపాధి హామీ గ్రామసభకు స్పెషల్ ఆధికారి ఎమ్మార్వో సునీల్ రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వీరబాబు, ఎంపీఓ ఎండీ.గౌసల ఆధ్వర్యంలో మండల ఉపాధిహామీ ఈసీ కైలా, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మిలు గ్రామసభ మంగళవారం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వీరబాబు మాట్లాడుతూ ఈగ్రామ సభలో గ్రామ అభివృద్ధి ప్రణాళికల గురించి, ఉపాధి హామీ పనులను గుర్తించి ప్రణాళిక తయారు చేయుట గురించి చర్చించారు. . ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవిరే ఆమోహన్ రావు, పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్, చిన్నం గణేష్, మాజీ సర్పంచ్ తుకారం నాయక్, బాదే వీరభద్రం, కానుగంటి వీరన్న మిరియాల లక్ష్మయ్య, బుక్క నాగరాజు, బెడద వీరభద్రం, కామెండ్ల ఆనందం, కామిండ్ల వీరన్న, దైద రవీందర్, కొత్త ఏకరాజు, వినయ్, శరత్ ,శ్రీధర్, సుమన్, కంచం నాగరాజు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజు మద్యం అమ్మకాలు
అదును చూసి అధిక ధరలకు విక్రయం
మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ ప్రపంచానికే శాంతి మార్గం చూపించిన జాతిపిత జయంతి రోజున ప్రభుత్వం మద్యం షాపులు, జీవహింస చేయరాదనే ఉద్దేశంతో అన్ని మద్యం షాపులు మూసివేస్తారు. కాని తొర్రూర్ డివిజన్ పరిధిలో బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతూ అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నా ఎక్సైజ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా మామూళ్ల మత్తులో తులతూగుతున్నారు. ఎవరు ఎక్కడ పోతే మాకేంఇ మా జేబు నిండిందా ఇక అది చాలు అనే ఉద్దేశంతో పట్టించుకున్న పాపాన పోవడం లేదు. తొర్రూర్ చుట్టుపక్కల గ్రామాలైన వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై బెల్ట్ షాపులు గ్రామ శివారు పాల కేంద్రం వద్ద, బృందావన్ దాబాలో చికెన్ బిర్యానీ, మందు ఇతర బెల్ట్ షాపులో కూడా, ఫతేపురం గ్రామ శివారు రోడ్లపై మందు బాబులకు మందు సరఫరా చేస్తూ, డివిజన్ పరిధిలోని మున్సపాలిటీ కేంద్రం, కూరగాయల మార్కెట్ వీధిలో బెల్ట్ షాపుల్లో ఉదయం 6 గంటల నుండి మద్యం దందా కొనసాగుతుండడంతో ఎంగిలి పువ్వుల బతుకమ్మ రోజు రోడ్డుపై వాహనాలు నిలపడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు చూసి మరి పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. .

ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలి..
బోలగాని మురళీగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీకటాయపాలెం



ఎక్సైజ్ పోలీసులు, స్థానిక సివిల్ పోలీసులు గాని గాంధీ జయంతి రోజు మద్యం అమ్మకాలు, బిర్యానీ అమ్మకాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. చిన్న చిన్న వాటికి భూతద్దంలో పెట్టి చూసే పోలీసులు వీటిపై ఎందుకు దాడులు చేయరు. చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని, వీరికి మామూళ్లు మొట్టచెప్పితే గాంధీ జయంతి రోజు కూడా మద్యం, బిర్యాని అమ్మకాలు చేసుకోవచ్చా అనేది సామాన్య మానవుని ప్రశ్న. ఇప్పటికైనా ఇలాంటి బెల్ట్ షాపులను కట్టడి చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి..



గిరి పుత్రులకు మెరుగైన విద్య
కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్
మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభం

నవతెలంగాణ- కొత్తగూడ

మండలంలోని పోగుల్లపల్లిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జార్ఖండ్ నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఏటూరునాగారం ప్రాజెక్టు డైరెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన జాతులకు మెరుగైన విద్య అందించడం కోసం భారత ప్రభుత్వం అత్యున్నత ప్రమాణాలతో 11.30 ఎకరాల విస్తీర్ణం లో సుమారు రూ.40 కోట్ల వ్యయంతో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కో- ఎడ్యుకేషన్ స్కూల్ నిర్మాణం జరిగిందని, (23)మంది ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రస్తుతం 500 మంది విద్యార్థులకు విద్యతోపాటు, క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యతలను వెలికి తీయడానికి అత్యుత్తమమైన విద్యా బోధనలు అందించడం జరుగుతుందన్నారు, ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, మండల ప్రత్యేక అధికారి సురేష్, జిల్లా పరిషత్ సీఈవో నర్మద, ఆర్పిఓ హరిసింగ్, ప్రిన్సిపాల్ అజిత్‌కుమార్ సింగ్, తహసీల్దార్‌రమాదేవి, ఎంపీడీవో రవీంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉద్యోగ సాధనకై నడుం బిగించాలి
అమ్మాపురం స్పెషలాఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు.
డీఎస్సీ ఫలితాల్లో జిల్లా మొదటిర్యాంకు సాధించిన లక్ష్మీభవానికి సన్మానం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రస్తుత యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకై పోటీపడి సాధించుకోవాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు అన్నారు. డీఎస్సీ ఫలితాలు ఎస్జీటీ విభాగంలో అమ్మాపురం ఆడబిడ్డ మాచర్ల రామ్మూర్తి, శోభా దంపతుల చిన్న కూతురు మాచర్ల లక్ష్మీ భవానికి జిల్లా మొదటి ర్యాంక్ రావడం అభినందనీయమని ఆయన తెలిపారు. అమ్మపురం ఆడబిడ్డకు జిల్లా మొదట ర్యాంక్ వచ్చిన సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిలాల్లో మొదటి ర్యాంకు సాధించిన మాచర్ల లక్ష్మీ భవానిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకుబ్‌రెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ మధు, టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య మాజీ వార్డు సభ్యులు మాచర్ల అరవింద్, ముద్దం మహబూబ్‌రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పార్టీని ప్రథమ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యం
గ్రామ పార్టీ కార్యదర్శి మార్క సాంబయ్య.

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

కంఠాయపాలెం గ్రామంలో 2వ స్థానంలో ఉన్న సీపీఎం పార్టీని ప్రథమ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తానని సీపీఎం పార్టీ కంఠాయపాలెం గ్రామ కార్యదర్శి మార్క సాంబయ్య అన్నారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ మంగళవారం గ్రామంలో జరిగిన 3 శాఖల మహాసభలో 1వ శాఖ కార్యదర్శిగా ఎండీ నజీర్, 2వ శాఖ కార్యదర్శిగా బోర స్వామి, 3వ శాఖ కార్యదర్శిగా గజ్జి రామ్మూర్తిలను ఎన్నుకోవడం జరిగిందని తనను రెండవసారి గ్రామ పార్టీ కార్యదర్శిగా నియామకానికి సహకరించిన మండల పార్టీకి, గ్రామ పార్టీకి, శాఖల కార్యదర్శిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అన్నారు. తనపై నమ్మకంతో రెండవసారి గ్రామ పార్టీ కార్యదర్శిగా నియమించినందుకు మండల పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలో రెండవ పార్టీగా కొనసాగుతున్న సీపీఐ(ఎం) పార్టీని ప్రథమ స్థానంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసి గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు.

బయ్యారం ఏటీఎం దొంగ అరెస్ట్

నవతెలంగాణ-మహబూబాబాద్/బయ్యారం



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఎస్‌బీఐ ఏటీఎంలో ఫిబ్రవరి 18 , 2024 న అంతరాష్ట్ర దొంగల ముఠా ఏటీఎం ధ్వంసం చేసి సినీ ఫక్కీలో రూ. 28 లక్షలు దొంగతనం చేసిపరారయ్యారని జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు సీఐ రవికుమార్ వారిని పట్టుకొని బయ్యారం పోలీస్‌స్టేషన్‌కు తీసుకవచ్చినట్లు మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రం జోద్ పూర్ జిల్లా పలోడి ప్రాంతానికి చెందిన అబ్దుల్ గని మరికొంత మందితో కలిసి కారులో వచ్చి గ్యాస్ కట్టర్ తో కేవలం గంట20నిమిషాలలో వ్యవధిలో ఏటీఎం దొంగతనం ఎలా చేశారో ఏటీఎమ్ మిషన్ నుండి నగదు దొంగలించిన విధానాన్ని వివరించారు. ఇతనిపై రాష్ట్రంలో పలు ఏటీఎం దొంగతనం కేసులు, పలు పోలీసు స్టేషన్‌లలో చీటింగ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఇతనిపై ఎ-1 నిందితునిగా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా అంతరాష్ట్ర ఏటీఎం దొంగలలను పట్టుకున్న ఎస్సై తిరుపతి, ఇతర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎస్పీ తిరుపతిరావు అభినందించారు. ఈకార్యక్రమంలో గార్ల ఎస్సై జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది, అనిల్, రంజిత్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీఎస్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల
హెచ్‌ఎంగా సుందర్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-గార్ల:



స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పూర్తి అదనపు హెచ్‌ఎం గా మాచర్ల సుందర్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పూర్వం ఇదే పాఠశాలలో సుందర్ కుమార్ విద్యను అభ్యసించి, ఇదే పాఠశాలకు పూర్తి అదనపు ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకోవడం అభినందనీయం. గతంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ అసిస్టెంట్ గా 8 సంవత్సరాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాలపురం లో 8 సంవత్సరాలు, పెద్ద కిష్టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 సంవత్సరాల పాటు అనుభవంతో కూడిన విజ్ఞాన ప్రక్రియలను చేపట్టారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడుగా, ప్రవృత్తి రీత్యా జన విజ్ఞాన వేదిక బాధ్యులుగా 3 దశాబ్దాలుగా పని చేస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దకృథాన్ని పెంపొందించేందుకు అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో ప్రతిభను మెరుగుపరిచేందుకు మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్టులు శ్రేణులతో పాటు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఎంఈవో మంకీడి వీరభద్రరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బి.వీరు, ఎం.శివ, జి. భద్రునాయక్, యాదగిరి, బాలాజీ, జె.వీరస్వామి, కె.వెంకన్న, సిహెచ్.రమేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

డీఎస్సీ ఫలితాల్లో రెండు ఉద్యోగాలు సాదించిన పొట్లాపూర్ వాసి వేల్పుల అశోక్

నవతెలంగాణ-ములుగు



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 2024 డీఎస్సీ ఫలితాల్లో ములుగు మండలం పొట్లాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల బుచ్చయ్య - సాంబలక్ష్మి దంపతులకు జన్మించిన వేల్పుల అశోక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండు ఉద్యోగాలను ఏకకాలంలో సాధించారు. ప్రాథమిక విద్యను పొట్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో, మాధ్యమిక విద్యను ములుగులోని శ్రీ అరవింద విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్‌ను మహర్షి జూనియర్ కళాశాల ములుగులో, డిగ్రీ విద్యను హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో, పీజీని (తెలుగు) కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఉపాధ్యాయ విద్య కోర్సును వరంగల్ లోని విశ్వంభర ఉపాధ్యాయ వృత్తి విద్య కళాశాలలో పూర్తి చేశారు. 2024లో నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కూల్ అసిస్టెంట్ తెలుగులో 74.20 మార్కులతో జిల్లా రెండవ స్థానంలో, తెలుగు పండిట్ 77.20 మార్కులతో జిల్లా తృతీయ స్థానంలో నిలిచి అందరికీ ఆదర్శప్రాయమయ్యారు. రెండు ఉద్యోగాలు ఏకకాలంలో సాధించిన అశోక్‌ను ఉపాధ్యాయులు, మిత్రులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

నూతన వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలి

సీఐ బండారి కుమార్

నవతెలంగాణ-వెంకటాపురం



గ్రామాల్లో నూతన వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ బండారి కుమార్ తెలిపారు. దసరా పండుగ సెలవుల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై బుధవారం సీఐ రవికుమార్ ప్రజలకు పలు సూచనలు అందజేశారు. దసరా సెలవులకు ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తం గాఉండాలని సూచించారు. దొంగలు తమ చేతి వాటాన్ని ప్రదర్శించే అవకాశం ఉందన్నారు. విహార యాత్రలు, తీర్థ యాత్రలు, ఊళ్లకు వెళ్లే సమయంలో ఇంటి పక్కవారికి తెలియ జేయలన్నారు. ఇళ్ల పరిసరాలు, సీసీ కెమెరాలు అమర్చుకుంటేసురక్షితంగా ఉండవచ్చని సూచించారు.

అక్రమంగా గోవులను తరలిస్తున్న నిందితులపై కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం తెల్లవారు జామున పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రాఘవపట్నం క్రాస్ రోడ్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు వాహనాలలో ఎటువంటి అనుమతి లేకుండా ఆవులను తీసుకెళ్తున్న పలువురిపై కేసులు నమోదు చేశారు. గోవులను వాటి సంరక్షనార్ధం ఘోషాలకు తరలించారు. . ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్టా వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

నూతన తహసీల్దార్‌గా వేణుగోపాల్ బాధ్యతల స్వీకరణ

సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ములుగు (కన్నాయిగూడెం)

జిల్లాలోని కన్నాయిగూడెం మండల నూతన తహసీల్దార్‌గా వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇన్‌ఛార్జ్ జాడి రాంబాబు, మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటి రాజబాబు, మండల మాజీ వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, మండల కాంగ్రెస్ నాయకులు ఆకుతోట సత్యనారాయణ, శ్రీధర్, నర్సింగారావు, బొగ్గుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అక్టోబర్ 2 గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీఓ శరత్ బాబు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అందరూ గాంధీజీ ఆశయాలను కొనసాగించాలన్నారు. స్వచ్ఛభారత్ లో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మొదటి రోజే మహిళా మంత్రులను కించ పరిచిన కేటీఆర్ తన నైజం చాటుకున్నాడని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఎంగిలిపూల బతుకమ్మ రోజే కేటీఆర్ గలీజ్ మాటలు వినాల్సి రావటం మన దురదృష్టమని, మా నోళ్లను పినాయిల్‌తో కడగాలని మాట్లాడిన కేటీఆర్‌ను పండగల పూట మహిళల పట్ల చీప్ కామెంట్ చేసే కేటీఆర్ నోటినే యాసిడ్‌తో కడగాలన్నారు. పండుగల పూట మహిళలు, మహిళా మంత్రులను కించపరచడం కేటీఆర్ కు ఫ్యాషన్ అయిందని, రాఖీ పండగ రోజు బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు చేసుకోవచ్చు అన్నాడని, బతుకమ్మ మొదటి రోజు చిట్ చాట్ పేరుతో మా గురించి చాలాచులకనగా మాట్లాడారన్నారు. అదే విషయం మీడియా ముఖంగా చెప్పి ఉంటే మహిళలే మీకు బుద్ధి చెప్పేవారన్నారు. మహిళా మంత్రులను పదేపదే కించపరుస్తూ తన దొర దురంకారాన్ని కేటీఆర్ చాటుకుంటున్నాడని, చాటుమాటుగా నాలుగు గోడల మధ్య మాట్లాడటం కాదు.. ధైర్యముంటే బహిరంగంగా మాట్లాడాలని సీతక్క అన్నారు.

డీఎస్సీ అభ్యర్ధుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కౌంటర్ల ఏర్పాటు

జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

నవతెలంగాణ - ములుగు

డీఎస్సీ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో భాగంగా షెడ్యూల్‌ను అనుసరించి ఈనెల 1 నుంచి 5 వరకు అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన చేయాల్సి ఉన్నందున 2 నుండి 5 వరకు అభ్యర్థులు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంబంధిత పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్లతో పరిశీలనకు హాజరుకావాలని అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం విభాగం వారీగా వెరిఫికేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయబడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని బుధవారం తెలిపారు.



ఎస్‌జీటీ అభ్యర్థుల వెరిఫికేషన్ 2 నుండి 5 వరకు ఈ క్రింది కౌంటర్ లో ఎస్‌జీటీ 1 నుంచి 200 ర్యాంకు లోపు వారు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ములుగులో, 201 నుండి ఆపై ర్యాంకు వారు జెడ్పిహెచ్ఎస్ బాలికల యందు వెరిఫికేషన్‌కు హాజరు కావాలన్నారు. మిగతా అన్ని క్యాడర్ అభ్యర్థుల వెరిఫికేషన్ గురువారం నుండి అనగా ఈనెల 3 నుండి ఉంటుందన్నారు. అభ్యర్థులు విధిగా సంబంధిత పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్లతో 2 సెట్లు జిరాక్స్‌పై గెజిటెడ్ అటెస్టేషన్‌తో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల లోగా సకాలంలో హాజరై వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. 1:3 లిస్టులో అర్హత ఉన్న ప్రతి అభ్యర్థి వెరిఫికేషన్ పూర్తి చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని అభ్యర్థులు ఆందోళన చెందకూడదని డీఈవో తెలిపారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

ములుగు:

సత్యం, శాంతి, అహింసా పథమే ఆయుధంగా చరిత్రపై జరిగిన సంతకం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ బుధవారం పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రపంచానికి సరికొత్త పోరాట మార్గాన్ని చూపిన మహనీయుడు గాంధీ అని, శాంతి, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మి అంటరానితనం కుల, మత వివక్ష లేని సమసమాజ స్థాపనకు కృషి చేసిన ఘనత మన మహాత్మ గాంధీ



దన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, బండి శ్రీను, పీఏసీఎస్ ఛైర్మన్ బడుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

ములుగు:

రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు అక్టోబర్ 2ను పురస్కరించుకొని జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు భానోత్ రవి చందర్, మండల పార్టీ అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్షపతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, మాజీ ప్రజప్రతినిధులు అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు

ములుగు(కన్నాయిగూడెం):

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇన్‌ఛార్జ్‌జాడి రాంబాబు లు 150వ జయంతి సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గంలో పోరాడి కొట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించిన జాతిపీత చరిత్రపై చిరిగిపోని సంతకం వేసిన మహానుభావులు అన్నారు. అటువంటి మహెూన్నత వ్యక్తి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటి రాజబాబు, మండల మాజీ వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, మండల కాంగ్రెస్ నాయకులు పోడెం శోభన్ ఆకుతోట సత్యనారాయణ, శ్రీధర్, నర్సింగారావు, సుధాకర్, మండల యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మన పత్రిక తెలుగు దినపత్రిక
7
మహబూబాబాద్
గురువారం అక్టోబర్ 03, 2024
www.navatelangana.com



మూఢనమ్మకాలను నమ్మవద్దు
డాక్టర్ బైరి నరేష్, జాతీయ అధ్యక్షుడు మూఢనమ్మకాల నిర్మూలన సంఘం

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలు మాంత్రికుల మాటలు నమ్మవద్దని తోటి ప్రజలపై అనుమానం పెంచుకొని దాడులు చేయకూడదని, మూఢనమ్మకాలను నమ్మవద్దని మూఢనమ్మకాలు నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బైరి నరేష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం ఎదుట డాక్టర్ బైరి నరేష్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ ప్రజలు మాంత్రికుల మాటలు నమ్మకూడదని అలాగే తోటి ప్రజలపై అనుమానం పెంచుకొని దాడులు చేయకూడదన్నారు. మంత్రాలు, తంత్రాలు వట్టి బూటకాలు అని అన్నారు. ఏ అనారోగ్యం వచ్చినా ఆస్పత్రికి వెళ్ళాలి తప్పా మాంత్రికులని బూతవైద్యులను ఆశ్రయించకూడదన్నారు. మూఢనమ్మకాల వలన ప్రజలు ఆర్థికంగా, మానసికంగా దోపిడీకి గురి అవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఈసమస్యపై దృష్టి సారించాలని కోరారు. జిల్లా కలెక్టర్ , పోలీసు అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రజలలో చైతన్యం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపకురాలు జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్, యూత్ రాష్ట్ర కన్వీనర్ అచ్యుత్ రాజ్, ఎంఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు మేదరి సారయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకారపు ఉపేంద్ర దేవి, యూత్ సెక్రటరీ మంగళంపల్లి ప్రశాంత్, వరంగల్ నాయకులు చింత ఆనందం తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్
బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సీతారాములు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయకుండా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతా రాములు అన్నారు. బుధవారం మండలంలోని హరిపిరాల, కర్కాల, వెంకటాపురం, మాటేడు, అమర్ సింగ్ తండా, దుబ్బ తండా గ్రామాలలో రైతులతో అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు ఒకే ధపాల రూ.రెండు లక్షలు రైతులకు రుణమాఫీ ఆగస్టు 15 తేదీన మాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ, రైతుబంధు, రైతులకు వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడం మర్చిపోవడం జరిగిందన్నారు. రైతుల ర్యాలీ, ధర్నా విజయవంతం చేయాలని ఈధర్నాకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు లు హాజరవుతారని ఈగ్రామాల రైతులతో మాట్లాడి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్, మాజీ మండల కో ఆప్షన్ ఎంపీటీసీ సభ్యులు షేక్ అంకూస్, బాలు నాయక్, కొండ వెంకన్న, ఉప సర్పంచ్ రాజు, మురళి, భిక్షపతి, సురేందర్, రాజలింగం. పసులాది వెంకన్న సైదులు. అయిలయ్య. రామలింగంరెడ్డి. మల్లారెడ్డి, కుమార్, శోభన్, శీలం లింగన్నగౌడ్. శీలం వెంకన్న. శరత్‌బాబు, సముద్రాల శ్రీను, జనార్ధన్, రాజు, కొమురారెడ్డి, తాళ్ల బుచ్చయ్య. ఉప్పలయ్య, మదర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా రక్తదానం చేసిన లెక్చరర్ రవీందర్

నవతెలంగాణ-గార్ల:

గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ స్టేడియంలో బుధ వారం కాళోజీ వాకర్స్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తెలం గాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, స్థానిక జూనియర్ కళాశాల లెక్చరర్ వేముల రవీందర్ రక్తదానం చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీ నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోగా పలువురు అభినందనలు తెలిపారు.

ములుగు

బతుకమ్మ వేడుకలకు మహిళలు సిద్ధం..
తొమ్మిదిరోజుల పాటు సంబురాలు..

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎంగిలిపూల బతుకమ్మతో బతు కమ్మల ఆటలు బుధవారం నుండి ప్రారంభమ య్యాయి. అం దుకుగాను మహి ళలు భక్తిశ్రద్ధలతో సేకరించిన పలు రకాల పువ్వులను బతుకమ్మగా పేర్చి సాయంత్రం వేళ ఊరి పొలి మేరలోని దేవాలయాలు, చెరువుగట్లు కాలువ గట్లపై బతు కమ్మలను ఆడి పాడి కోలాటాలు వేస్తూ నృత్యాలు చేస్తూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా గడుపుతారు. అనంతరం తెచ్చిన బతుకమ్మలను ఇంటికి వెళ్లే సమయంలో నీటిలో నిమజ్జనం చేసి వెళుతారు. ఈ ప్రకారంగా సద్దుల బతుకమ్మ వరకు ప్రక్రియ కొనసాగుతుందని మహిళలు తెలుపుతున్నారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో ఇప్పటికే పిల్లలు అమ్మమ్మ తాతయ్యల ఇళ్లకు చేరుకొని బతుకమ్మ పాటలు ఆడుకునేందుకు కోలాటాలు వేసేందుకు సర్వత్ర సిద్ధమయ్యారు. ఈపది రోజులు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని, గ్రామీణ వాతావరణంలో పాటలు, బతుకమ్మ ఆటలు కోలాటాలు నేర్చుకోవడం, స్టెప్పులు వేయడం పిల్లలతో సరదాగా గడపడం ఒక మధుర అనుభూతిగా మిగులుతుందని, పట్టణం నుండి వచ్చిన పిల్లలు తెలుపుతున్నారు. రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు తన పర తారతమ్యం లేకుండా బతుకమ్మ ఆటలలో పాల్గొని వారి విశిష్టతను చాటుకునేందుకు పోటీ పడుతూఉంటారు. దీనిలో భాగంగా కొందరు బతుకమ్మ పోటీలు నిర్వహించి ఉత్తమ బతుకమ్మ తయారీదారులకు బహుమతులు కూడా అందజేస్తారు. మహిళలు నేడు సాధారణ బతుకమ్మలతో మొదలుపెట్టి చివరి రోజు ఎత్తయిన బతుకమ్మలను తెచ్చేందుకు పోటీపడతారు. నేటి నుండి పది రోజులపాటు బతుకమ్మ ఆటలను వీక్షించాల్సిందే.

మృతుల కుటుంబాలకు నాయకుల పరామర్శ..
50 కేజీల బియ్యం అందజేత..

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనేటి ఐలయ్య ఇటీవలే క్యాన్సర్ కారణంగా మృతిచెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు బానోతు రవిచందర్, పార్టీ ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా లు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మనోధైర్యం కల్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా జంగాలపల్లి గ్రామానికి చెందిన పల్లకి శ్రీనివాస్ రెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి 50 కేజీ ల బియ్యం అందజేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, మండల ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవిసింగ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాట్టేవాడ తిరుపతి, జిల్లా ప్రచార అధ్యక్షులు ల్యాదా శ్యామ్‌రావు, ఉపాధ్యక్షులు దేవేంద్రాచారి, ఎక్స్ సర్పంచ్ గోల్కొండ రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు చందా రాము, షాపూర్ మహేందర్, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించారు.



నూకల నరేష్‌రెడ్డి ని పరామర్శించిన సీఎం, మంత్రులు

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల నరేష్ రెడ్డికి గుండెపోటు రావటంతో హైదరాబాద్‌లోని నానక్ రాంగూడ స్టార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ఆస్పత్రిని సందర్శించి నూకల నరేష్ రెడ్డిని పరామర్శించారు. నూకల ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నుంచి ఆరా తీశారు. ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్, స్టేషన్‌ఘన్‌పూర్‌ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

సమస్త సమాజానికి మార్గదర్శి మహాత్మా గాంధీ










మహాత్ముడికి ఘన నివాళులు..

నవతెలంగాణ- మరిపెడ

సమస్త సమాజానికి మార్గదర్శి బాపూజీ మహాత్మా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న గాంధీ బొమ్మకు పూలదండతో ఘనంగా నివాళు లర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ బొమ్మకు దండ వేసి నివాళులర్పించారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య గాంధీ చిత్రపటానికి దండ వేసి ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అప్సర్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్అఫ్జల్ , యూత్ కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాష్పంగు రవికిరణ్, గుండగాని వెంకన్న, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, అలవాల ఉపేందర్, వాసవీ క్లబ్ రాష్ట్ర నాయకులు బోనగిరి సురేష్, మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉప్పల నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ఉల్లి వెంకన్న, దారం రామయ్య, భద్రయ్య, వనితా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

కురవి:

మండల కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబాటి వీరభద్రం, టౌన్ అధ్యక్షులు నారాయణ, రాజేందర్‌లు గాంధీవిగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు ఇస్లావత్ సుధాకర్, ఆవిరి మోహన్‌రావు, బాలగాని శ్రీనివాస్, బాదావత్ రాము నాయక్, బానోతు తుకారంనాయక్, బాధ వీరభద్రం, దడిగల శరత్, మిరియాల లక్ష్మయ్య, బానోత్ లక్ష్మణ్ నాయక్, కానిగంటి వీరన్న, బుక్క నాగరాజ్ కామిండ్ల వీరన్న, ఆనందం దైద రవీందర్, కొత్త ఏకరాజు, కంచం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి మండల అభివృద్ధి అధికారి కోట వీరబాబు పూలమాలలు వేసి ఆయన సేవలు కొనియాడారు.

కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్‌లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నాగేశ్వరరావు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రునాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, బండారు దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు వోలం రమేష్, సీహెచ్. వసంతరావు, ఎండి అయూబ్‌ఖాన్, యాదగిరి, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, మాజి ఎంపీటీసీ బాలు, మల్సూర్, దామరకొండ ప్రవీణ్, చిలువేరు సమ్మయ్యగౌడ్, తరాల సుధాకర్, నాగరాజు, చెడుపల్లి ఎలేందర్, ఎండి తాజుద్దీన్, రషీద్‌ఖాన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి, యాకూబ్, కనుకూల రాంబాబు, సరయ్య, సేవల్, బన్నిశెట్టి వెంకటేష్, పోకల శ్రీనివాస్, ఎండి సమీర్, అరుణ్, బాధ్య, ఉప్పునుంతల శ్రీను, మామిడిచెట్టు మల్లయ్య, బాల, మాధ రమేష్, సుందర్ వెంకన్న, సముద్రాల మహేష్, పిల్లి రమేష్, బానోత్ వెంకన్న, ఆగి చిన్న వెంకన్న, కిరణ్, ఎండి నూరోద్దీన్, బాల్మోహన్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని ఆశయాలు ఆదర్శం

మహబూబాబాద్:

దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో తనదైన శైలిలో ముద్ర వేసుకొని అహింసా సిద్ధాంతాన్ని బోధించిన మహాత్మా ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్ , డీఈ ఉపేందర్ , కౌన్సిలర్లు అజయ్ సారథి వార్డు ఎడ్ల వేణుమాధవ్, తాళ్లపల్లి జగన్ భూక్య శ్రీనివాస్, డౌలగర్ శంకర్, మేనేజర్ శ్రీధర్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక శ్రీనివాస్ థియేటర్ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, మహబూబాబాద్ కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్యలు నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆరేంద్ర వెంకటేశ్వర్లు, పిండాల రామదాసు, విజయలక్ష్మి బండారి చిరంజీవి, మందాటి శ్రీనివాన్, బట్టు దేవ్‌సింగ్, అరుణ్ జాకీర్ హలీం, సంతోష్ లక్ష్మయ్య, వీరేందర్, వీరభద్రం వీరన్నలు పాల్గొన్నారు.

ఎంపీ క్యాంప్ ఆఫీసులో..

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పార్లమెంట్ సభ్యులు బలరాంనాయక్ క్యాంపు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బయ్యారం పీఏసీఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ నాయక్, రియాజ్ అన్సారీ, రమావత్ సురేష్, ముజ్జు షేక్, మాలోతుఅరుణ్ నాయక్, ప్రకాష్, ఫరూక్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో..

మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, ఐఎంఎ ప్రతినిధులు డాక్టర్ నెహ్రూ నాయక్, డాక్టర్ సురేందర్, వైదేహి, డాక్టర్ వెంట్రాములు, డాక్టర్ రూప్‌లాల్, డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ వీరన్న, డాక్టర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఎస్పీ ఆఫీసులో..

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఆర్ఐలు అనిల్, భాస్కర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

బయ్యారం:

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నందు గల మహాత్మ గాంధీ విగ్రహానికి 155 వ జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి సొసైటీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, తిరుమల చంద్రారెడ్డి, తిరుమల సుధాకర్ రెడ్డి, తాటి జనార్ధన్, ఎర్రిపోతుల మధుకర్, రాజు, కమల్, బీరెడ్డి సతీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

మండలంలో గాంధీ జయంతి సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఇనుగుర్తి లో గ్రామపంచాయతీ లోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మీకాంత్, వారితోపాటు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, బీఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

మహాత్మా గాంధీ జయంతి వేడుకలను స్థానిక గాంధీ పార్క్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధి పార్క్‌లో ఉన్న గాంధీజీ దంపతుల విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు బాపనపల్లి సుందర్, గుగులోత్ శ్రీను, యాకుబ్ పాషా, కుమార్‌గౌడ్, బాబు, వస్యా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ కార్యాలయంలో

మహాత్మాగాంధీ జయంతి వేడుకలను స్థానిక సొసైటీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీఈవో వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

పెద్దవంగర:

జాతిపిత మహాత్మా గాంధీ, దివంగత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమకారుడు నల్ల నరసింహులు జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మహాత్ముల చిత్రపటాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఓరిగంటి సతీష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ జాను, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, సలిదెండి సుధాకర్, పన్నీరు వేణు, యూత్ నాయకులు ఆవుల మహేష్ యాదవ్ ముద్దసాని రవి, గద్దల ఉప్పలయ్య, చిలుక సంపత్, లింగమూర్తి, బానోత్ వెంకన్న, పంతులు నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు





నవతెలంగాణ-పెద్దవంగర:

మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి పూలను సేకరించిన మహిళలు.. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం సంప్రదాయ దుస్తుల్లో గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళ, చెరువుల ప్రాంతాలు, ఆట స్థలాలకు బతుకమ్మలతో ర్యాలీగా చేరుకున్న ఆడబిడ్డలు.. ఒకచోట చేరి కోలాటాలు, బతుకమ్మ పాటలతో అలరించారు. రాత్రి వరకు ఆటలు ఆడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం ముత్తయిదువలు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని తిరిగి ఇండ్లకు చేరుకున్నారు. సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో మహిళలు కొంచెం ఇబ్బంది పడ్డారు.

బయ్యారం:

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ బుధవారం సాయంత్రం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. మండల కేంద్రంలోని పలు కాలనీల్లో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములాయే సందమామ, 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హెూరెత్తించారు. మండలంలో జరిగిన వేడుకలకు పుర ప్రముఖులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మ వేడుకల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గార్ల:

తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండగైన బతుకమ్మ పండుగ వేడుకలను స్థానిక శివాలయంలో బుధవారం మహిళలు, యువతులు ఘనంగా నిర్వహించారు. తొలిరోజు ప్రారంభమైన ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా ప్రకృతి లో లభించే వివిధ రకాల పూలను సేకరించిన మహిళలు, యువతులు పూలతో అందంగా బతుకమ్మ లను పేర్చి ప్రదర్శనగా వచ్చి స్థానిక శివాలయంలో బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈపండుగ సందర్భంగా 9 రోజుల పాటు వివిధ రకాలైన బతుకమ్మ లతో వేడుకలు వైభవంగా జరగనున్నాయి. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంచాయతీ కార్యదర్శి జి.కిషన్ నాయక్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో మహిళలు, యువతీయువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తీర్లాపురం సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా శాంతి కుమార్ ఎన్నిక

నవతెలంగాణ-గార్ల:



తీర్లాపురం సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా మాళోత్ శాంతి కుమార్‌ను బుధవారం భూక్య శివకృష్ణ అధ్యక్షతన జరిగిన శాఖ మహసభలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహసభకు సీపీఐ(ఎం) జిల్లా నాయకులు భూక్య హరి, మండల నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం లు హాజరై మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, అణగారిన వర్గాల సమస్యల పై నిరంతరం పోరాటాలు చేస్తూ కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలన్నారు.అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా ఎన్నికైన శాంతి కుమార్ మాట్లాడుతూ పార్టీ విధి, విధానాలను ఎప్పటికీ అప్పుడు ప్రజలలో కి తీసుకువెళ్ళి పార్టీ విస్తీర్ణకు కృషి చేస్తానని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

నవతెలంగాణ - ఇనుగుర్తి



మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్వన్ తండా (కొత్త తండా) కు చెందిన బానోత్ సైదులు (28) ఆదివారం రాత్రి భీమారం వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం హనుమకొండ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య మమతతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు.

పిడుగు పాటుకు గురై అస్వస్థత

నవతెలంగాణ-కొత్తగూడ

మండలం లోని మొండ్రాయి గూడెం గ్రామ శివారు గుట్ట కింది తండాలో పిడుగు పడి అస్వస్థత గురైన బానోత్ బాలు అనే వ్యక్తి కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సంపేటకు తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడ ఉందని వైద్యులు తెలిపారు.

లైన్‌మెన్ యశ్వంత్‌కు ఘన సన్మానం..



నవతెలంగాణ -ఇనుగుర్తి

ఇనుగుర్తి పట్టన లైన్‌మెన్ యశ్వంత్‌ను స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఎ, గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు లేకుండా, గతనెల వచ్చిన వరదల సమయంలో చాలా వేగంగా స్పందించి విద్యుత్ సమస్య లేకుండా అంకిత భావంతో పనిచేసిన లైన్ మెన్ యశ్వంత్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా వెంటనే యశ్వంత్ స్పందించి సమస్య పరిష్కారం చేస్తాడని తెలిపారు. ఈసందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ ఈ గ్రామస్తుల ప్రేమ వెలకట్టలేనిదని ఈగుర్తింపుతో తనపై ఇంకా బాధ్యత పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్, తాజా మాజీ సర్పంచ్ రామ్మూర్తి, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | అక్టోబర్ 03, 2024 | www.navatelangana.com

ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనంకొండ భీమారం లోని ప్రముఖ విద్యాసంస్థలైన ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్పర్సన్ డాక్టర్ ఎర్రబెల్లి సువర్ణ మాట్లాడుతూ పూజ కి ఉపయోగించే పూలని దేవతగా భావించే గొప్ప సంప్రదాయం మన తెలంగాణ ప్రజలదని తెలియజేస్తూ ఈ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఎస్వీఎస్ విద్యాసంస్థల అధినేత ఈ.తిరుమల్‌రావు బతుకమ్మ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షిణి, రమ్య విద్యార్థినులు, అధ్యాపకురాళ్ళు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని వడ్డిచెర్లకు చెందిన గండి పోచయ్య మృతిచెందగా పార్థిక దేహానికి పూలమాల వేసి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ బుధవారం నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు కోతి రాములు, కడారి కృష్ణ , చిటుకుల వెంకటేష్, జోగు సోమనర్సయ్య, జోగు పరశురాములు, గండి నరసయ్య, గండి శ్రీనివాస్, పసునూరి ఉపేందర్, కానుగంటి కిష్టయ్య, బేతి సత్యనారాయణ, గండి సోమయ్య, కానుగంటి సందీప్, గండి కార్తీక్, బొత్త కింది కిష్టయ్య, గండి వెంకటేశ్వర్లు, జనగాం అంజయ్య తదితరులు ఉన్నారు.

స్టేషన్ ఘనపూర్ : మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన గువ్వ రామక్క మరణించగా, బుధవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో చేపూరి కుమార్, పొన్న రాజేష్, అంగడి సమ్మయ్య, బాస్కుల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ సేవలు ఎనలేనివి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని శివునిపల్లి గ్రామంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మీనారాయణ బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల స్థాయి అధికారులు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో విధియే కర్తవ్యంగా భావించి లక్ష్మీ నారాయణ పనిచేశా రని అన్నారు. ప్రజల మన్ననలు పొందిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో 3ఎంపీడీఓ విజయశ్రీ, పంచాయితీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

రహదారికి మొక్కల విత్తనాలు స్ప్రే

నవతెలంగాణ-లింగాలఘణపురం

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ పిలుపుమేరకు, వాసవి క్లబ్ ఆఫ్ లింగాల గణపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 5600 సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం చేపట్టారు. బుధవారం ఆ సీడ్ బాల్స్ ను కళ్లెం రహదారి వెంట చల్లడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లింగాల గణపురం ప్రెసిడెంట్ దారం అశోక్ , ప్రధాన కార్యదర్శి మెతుకు అనంత రాములు , కోశాధికారి బెలిద శ్రీధర్, వాసవిక్లబ్ సభ్యులు దేవునూరి రమణ, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పేదల గొంతుక సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని నిరుపేదలు వివిధ రకాల వ్యాధులతో బాధ పడుతుండగా ,వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో భవ్య మంజూరైన చెక్కులను బాధితులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.

పైలట్ ప్రాజెక్టుగా రాఘవాపురం

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పైలట్ ప్రాజెక్టులో మండలంలోని రాఘవాపురం గ్రామాన్ని ఎంపిక చేశారని తహసిల్దార్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టులో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే కోసం నేటి నుండి మూడు రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని తెలిపారు.

డీసీఎం డ్రైవర్ అరెస్టు

నవతెలంగాణ-పాలకుర్తి

సెప్టెంబర్ 28న పశువుల లోడుతో హైదరాబాద్ వైపు వెళుతున్న డీసీఎం మండలంలోని వావిలాల గ్రామ శివారులో గల మూలమలుపు వద్ద బోల్తా పడడంతో 13 పశువులు మతి చెందిన ఘటనలో డీసీఎం డ్రైవర్ ను అరెస్టు చేసి జైలుకు పంపామని ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ తెలిపారు. బుధవారం ఎస్సై సాయి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పెద్దపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన డీసీఎం డ్రైవర్ అంగడి కష్ణ పశువుల లోడుతో ఉన్న డీసీఎంను అజాగ్రత్తతో అతి వేగంగా నడపడం వల్ల డీసీఎం బోల్తా పడి పశువులు మతి చెందాయని తెలిపారు. పశువులను కబేలాలకు తరలిస్తున్న వ్యక్తులను త్వరలో పట్టుకుని అరెస్టు చేస్తామని తెలిపారు.

మహిళలకు ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, మహిళల పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్ల జారీ లాంటి పథకాలు అమలు చేస్తూ మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న తెలం గాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుతో అప్పగించిందని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేస్తూ, ఉద్యోగులకు వేతనాలు అందిస్తూ, 200 ఉచిత కరెంటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తూ, మహిళల ప్రయాణ బిల్లులను ఆర్టీసీకి చెల్లిస్తూ, అభివద్ధి పనులను కూడా చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిరుపేదలకు వరమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాబోయే రోజులలో మెరుగైన సేవలు అందిస్తారని అన్నారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండగా బ్లాక్ మార్కెట్లో 30 రూపాయల అమ్ముకుంటున్నారని, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో జనవరి 3 నుండి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచినట్లు గుర్తుచేశారు. దసరా పండుగకు రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, 400 చదరపు గజాలలో ఇల్లు కట్టుకోవాలని, పూర్తి నిరుపేదలు ఇల్లు కట్టుకోలేని వారికి నేనే కట్టిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 62 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎమ్మార్వై శరత్ కుమార్, ఏఆర్ఐ రమేష్, పరకాల ఏఎంసి డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకట రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ







నవతెలంగాణ-నడికూడ / వేలేరు

పూలను పూజించే గొప్ప పండగ బతుకమ్మ పండగ. తెలంగాణ సాంప్రదాయానికి ఈ బతుకమ్మ పండగ ప్రతీక. ఆడబిడ్డలందరూ పుట్టింటికి చేరి.. తీరొక్క పూలను సేకరించి..సంతోషంగా బతుకమ్మ పండగను జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పల్లె..పట్నం బతుకమ్మ పండగను జరుపుకోవడానికి సిద్దమైంది. అక్టోబర్ 2 నుంచి రాష్ట్రంలో పూలను పూజించే పండగ ప్రారంభం అయింది. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అయితే బతుకమ్మ 9 రోజులపాటు రోజుకు ఒక రకమైన నైవేద్యాన్ని గౌరమ్మకు సమర్పిస్తారు. మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసలు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు తొమ్మిది రోజులు బతుకమ్మకు నైవేథ్యంగా సమర్పించడం సంప్రదాయం.

మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మగా మహాలయ అమావాస్య రోజు బతుకమ్మ మొదటి రోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామాస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. రెండవ రోజు అటుకుల బతుకమ్మగా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మగా ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పించాలి. నాలుగవ నాన్న బియ్యం బతుకమ్మగా నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యంగా నివేదించాలి. ఐదవరోజు అట్ల బతుకమ్మగా అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పించాలి. ఆరవ రోజు అలిగిన బతుకమ్మగా ఈరోజు ఆశ్వయుజ పంచమి. ఈనాడు నైవేద్యం సమర్పించాలి. ఏడవ రోజు వేపకాయల బతుకమ్మగా బియ్యం పిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారుచేసి నైవేద్యంగా సమర్పించాలి. ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ: నువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యంగా సమర్పించాలి. తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా ఆశ్వయుజ అష్టమి నాడు అదే రోజు దుర్గాష్టమి జరుపుకుంటారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, లెమన్ రైస్, కొబ్బరన్నం, నువ్వులన్నం అనే ఐదు రకాల నైవేద్యాలు తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.

తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు అప్పుడే పండుగ అయిపోయిందన్న బాధతో చెరువులో నిమజ్జనం చేస్తారు. ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని గంగమ్మ ఒడికి చేరుస్తారు. అంతటితో బతుకమ్మ పండుగ ముగుస్తుంది.







కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి సమావేశం

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్ అధ్యక్షతన బుధవారం కాశిబుగ్గలో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు దూపం సంపత్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రావణాసుర వధ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధుల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దసరా ఉత్స వాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించుకోవాలని తీర్మానించారు. గతంతో పోలిస్తే ఈసంవత్సరం ఉత్సవ ఏర్పాట్లు ఆలస్యంగా మొదలుపెట్టినందున జిల్లా అధికార యంత్రాంగం, మంత్రి కొండా సురేఖను కలిసి చిన్న వడ్డపల్లి చెరువు ప్రాంతంలో నిర్వహిస్తున్న బతుకమ్మ దసరా ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతామన్నారు. కార్యక్రమంలో కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి కన్వీనర్ భయ్యా స్వామి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ప్రతినిధులు గుల్లపల్లి రాజ్ కుమార్, చిలువేరు శ్రీనివాస్, గోరంటాల రాజు, గోరంటాల మనోహర్, వెల్దండి లక్ష్మణ్, మార్త ఆంజనేయులు, రాచర్ల శ్రీనివాస్, సిద్ధోజు శ్రీనివాస్, గుర్రపు సత్యనారాయణ, రామ యాదగిరి, కంచ సంపత్, థామస్,, ఓం ప్రకాష్ కొలారియ, వేముల నాగరాజు చంద్రశేఖర్, ప్రసాద్, బాబు, సదానందం, రంజిత్ పాల్గొన్నారు.

వాగ్దేవి కళాశాలను వెంటనే సీజ్ చేయాలి

ఆర్ఎస్పి, ఎమ్మార్పీఎస్ డిమాండ్

నవతలెంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా వాగ్దేవి కళాశాలను వెంటనే సీజ్ చేయాలని ఆరెస్పి,ఎమ్మార్పీఎస్ సంఘాలు బుధవారం డిమాండ్ చేశాయి. బీఫార్మసీ చదువుతున్న విద్యార్థిని(యువతి) పై ఇదే క్యాంపస్ లో బీటెక్ చదువుతున్న ముగ్గురు యువకులు గత నెల 15వ తారీఖున ఓయో రూముకు తీసుకెళ్లి సామూహిక అత్యాచారం జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వాగ్దేవి కాలేజీ యజమాన్యాల నిర్లక్ష్యం మూలం గానే ఈ సంఘటన జరిగిందని వెంటనే వాగ్దేవి కాలేజీని సీజ్ చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్రకార్యదర్శి వర్ధన్నపేట ఇంచార్జి ఈరెల్లి శ్రీనివాస్, టి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపట్ల అంజయ్య, రివల్యూ షనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఇట్టి సంఘటనపై వరంగల్ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపించి సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి తక్షణమే వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి వాగ్దేవి కాలేజీని సీజ్ చేసి బాధితురాలకు న్యాయం చేయాలని కోరారు. ఇట్టి విషయంపై త్వరలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

అధికారులను పక్కదోవ పట్టించేందుకే...

రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు

నవతెలంగాణ - రాయపర్తి



కాకతీయుల కాలం నాటి మంచినీళ్ళ చెరువు.. శ్రీ సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ హచరీస్ నుండి వచ్చే వ్యర్థాలతో కలుషితం కావడంతో రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు గత సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ సత్య శారదకు హచరీస్ మూసివేయాలని ఫిర్యాదు చేయడంతో సంబంధిత శాఖ అధికారులకు ఎంక్వయిరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు దాంతో పౌల్ట్రీ హచరీస్ యాజమాన్యం అధికారులను పక్క ద్రోవ పట్టించడానికి తాత్కాలిక పనులు చేపట్టడంతో రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జవాబుదారీగా ఉండవలసిన సదరు యజమాన్యం పెత్తందారీ వ్యవస్థను తలదన్నేల విహరించడం అనైతికమని దుయ్యబట్టారు. పర్యావరణాన్ని ప్రజలను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని సభలలో ప్రసంగించేవారు ప్రత్యక్షంగా పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పౌల్ట్రీ యాజమాన్యం తీరు మార్చుకోవాలని హితబోధ చేశారు. మంచినీళ్ళ చెరువు కలుషితం కావడంతో గ్రామంలో ప్రజలు చర్మ వ్యాధులతో బాధపడడమే కాకుండా తదితర జబ్బులకు గురవుతున్నారని తెలిపారు. ప్రజల సంరక్షణను కోరుకోవలసిన నాయకుడు కార్పొరేట్ వ్యవస్థ యాజమాన్యం ముసుగులో అధిక లాభాలే ధ్యేయంగా ప్రజల ప్రాణాలను హరించడం నీచ వ్యవస్థకు నిలువుటద్దం వంటిది అని అభివర్ణించారు. ఇప్పటికైనా శ్రీ సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ హచరీస్ ను మూసివేసి రాయపర్తి గ్రామ ప్రజానీకాన్ని కాలుష్యం కోరాల నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్ రావు, ముద్రబోయిన సుధాకర్, రాకేష్ పవర్, బండారి అశోక్, కోతి కళ్యాణ్, ఉబ్బని సింహాద్రి, వెంకట్, ఎండి అక్బర్, కోటేశ్వర్, వెంకటేశం, చందు రాము, పిరని ప్రవీణ్, సందీప్, గణేష్, శశి, ఫిరోస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయండి

తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లబెల్లి

మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని, వారి ప్రాణ త్యాగాల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఉద్యమకారులను గుర్తించాలని అన్నారు. అక్టోబర్ ఆరవ తేదీన నర్సంపేట సిటిజన్ క్లబ్లో జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ జావేద్, గుంటి రామ చందర్ సాంబరావు, మల్లేశం, సాయికుమార్, రాజు, కొర్నేలు, నరసయ్య, ఐలయ్య, ప్రకాష్, రవి, కొమురయ్య, పోషాలు, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

అండర్ 19 క్రికెట్ లో కరీంనగర్, ఖమ్మం జట్ల గెలుపు

నవతెలంగాణ-వరంగల్

హైదరబాద్ క్రికెట్ అసోయేషన్ సహకారంతో వరంగల్ కేంద్రంగా జరుగుతున్న అండర్ -19 అంతర్ జిల్లా పోటీల్లో మంగళ వారం నుండి పూల్ బి విభాగంలో కరీంనగర్,ఖమ్మం జట్లు గెలిపించాయి.

కరీంనగర్ జట్టు ఘన విజయం

కోమటి పల్లి క్రీడా మైదానంలో అదిలాబాద్, కరీంనగర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కరీంనగర్ జట్టు 49.3 ఓవర్లు ఎదుర్కొని 192 పరుగుల భారీ స్కోరు చేసింది, కరీంనగర్ జట్టులో విఘ్నేష్ 55, పరుగులు, అఫ్రిది 35 పరుగులతో రాణించారు, నిజామాబాద్ జట్టు కేవలం 30 ఓవర్లు ఎదుర్కొని 74 పరుగులకు అల్అవుట్ కావడం తో నిజామాబాద్ జట్టు ఓటమి చెందింది.

అదిలాబాద్ పై ఖమ్మం గెలుపు

మొగిలి చర్ల క్రీడా మైదానంలో అదిలాబాద్, ఖమ్మం. జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అదిలాబాద్ జట్టు నిర్దీత 50 ఓవర్లు కి గాను కేవలం 29.3 ఓవర్లు ఎదుర్కొని 109 పరుగులకు అల్ అవుట్ కాగా బ్యాట్స్మెన్ సయ్యద్ 32పరుగులు, స్మిత్ 24 పరుగులు చెయ్యగా మరో సారి ఖమ్మం బౌలర్ నెహిత్ రాయించి 5 వికెట్లు సాధించాడు, 110పరుగుల లక్ష్య చెదనలో బరిలోకి దిగిన ఖమ్మం జట్టు రత్న ఆర్యన్ 43 పరుగులు, రాం పర్దవ్ 29 పరుగుల తో రాణించడం తో 30.1 ఓవర్లు లో 5 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసి 5వికెట్ల తేడాతో గెలుపొందింది.

రేపటి మ్యాచ్ వివరాలు

మొగిలి చర్ల గ్రౌండ్ లో అదిలాబాద్, కరీంనగర్ మధ్య జరుగ నుండగా, కోమటి పల్లి మైదానంలో ఖమ్మం నిజామాబాద్ జట్లు తలపడనున్నాయని చాగంటి శ్రీనివాస్ కార్యదర్శి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ తెలిపారు.

వయో వృద్ధులకు అండగా నిలవాలి

ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రారావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



వయస్సు పైబడిన పెద్దలను ప్రేమతో గౌరవంగా చూసుకోని, అండగా నిలవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వృద్ధా శ్రమంలో బుధవారం ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వద్దులకు వైద్య పరీక్షలు నిర్వహించి వృద్దులకు పండ్లు అందించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున పెద్ద వయస్సు వారితో గడపడం వారితో మనస్సు విప్పి మాట్లాడటం సంతోషంగా ఉందని జడ్జి అన్నారు. వయోవృద్ధుల ఆరోగ్యం బాగుండాలనే మంచి ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మంగళపల్లి రాజ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ సంపత్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు శైలజ, పారా మెడికల్ సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐడి కార్డులు ధరల పట్టిక పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని అర్హులైన పేద మెకానిక్ వత్తి చేస్తున్న పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు, పేదలకు రూ.500కే వంట గ్యాస్ మహా లక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల వరకు పరిమితి ప్రభుత్వం కల్పించిందని అన్నారు. టూవీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ మెకానిక్ అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే స్పందించి ఇతర జిల్లాల ప్రొసీడింగ్ కాఫీ తీసుకువస్తే మంజూరు చేసి భవనాన్ని ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపాలపల్లి సిఐ డి నరేష్ కుమార్ టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గిద్యాల రాము, పట్టణ అధ్యక్షుడు బొల్లం అనిల్, కోశాధికారి సురేందర్, పట్టణ ఉపాధ్యక్షుడు ముద్దసాని స్వామి, తదితరులు పాల్గొన్నారు.



కుల వివక్షతను అంతం చేయడమే కేవీపీఎస్ లక్ష్యం

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్

కేవీపీఎస్ 26 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



కుల వివక్షతను అంతం చేయడమే కెవిపిఎస్ లక్ష్యం అని జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో కెవిపిఎస్ 26 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ..కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 26 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా నేటి నుండి ఐదు వరకు ఈ ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం కుల వివక్షకు వ్యతిరేకంగా చరిత్రకు అవసరంగా కేవీపీఎస్ ఏర్పడిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాల నిర్వహించిందని. కుల వివక్ష అంటరానితనంపై సర్వేలు అధ్యయనాలు చేసి 128 కుల వివక్ష రూపాలను వెలికి తీసిందని గుర్తు చేశారు. వందల సంఘాలను ఐక్యం చేసిందని తెలిపారు ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశల వారి పోరాటాలు నిర్వహించిందని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ను సాధించామని పేర్కొన్నారు. దళిత గిరిజనుల జనాభా ధామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించాలని చట్టం చేయాలనే డిమాండ్ పై అనేక సంఘాలను కలుపుకొని సాధించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో దళితులపై దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని ఉద్యమాలు నిర్వహించి బాధితులకు బాసటగా నిలిచిందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పోరాడుతుందని తెలిపారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, రమేష్ సారయ్య, రాజు మల్లయ్య, స్రవంతి, పాల్గొన్నారు.

రూ.కోటి 25 లక్షలు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలో ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా మహిళా సంఘాల గ్రూపులకు రూ.కోటి5లక్షల చిక్కులను పంపిణీ చేశారు. అనంతరం మహిళా సంఘాలకు సంబంధించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఇదే క్యాంటీన్‌లో టిఫిన్ చేసి బిల్లు చెల్లించి క్యాంటీన్ నిర్వాహకులను ప్రోత్సహించారు. పరిశుభ్రత రుచి శుచి పాటిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మియంగ్‌సింగ్, అడిషనల్ డీఆర్‌డీఓ విజయలక్ష్మి, తాసిల్దార్ ప్రహ్లాద రాథోడ్ ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, ఐకెపి ఎపిఎం రవికుమార్, మాజీ ఎంపీపీ రాణి బాయ్ రాణి బాయ్, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, సింగల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజబాబు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

యోగా మానసికోల్లాసానికి దోహదపడుతుంది

భూపాలపల్లి ఎస్పి డి. సుధాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

యోగ మానసికొల్లాసానికి దోహదపడుతుందని భూపాలపల్లి ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శ్రీ పరివార్ యోగా గురువు యాసోజు మాధవచారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికల కు వ్యక్తిత్వ వికాస నైపుణ్యత పై అవగాహన శిక్షణ తరగతులను ఎస్సై హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యోగా చాలా పురాతనం నుండి కొనసాగుతుందన్నారు. అప్పట్లో స్థిరంగా ఒక భంగిమలో ఉంటూ యోగా చేసేవారని, ప్రస్తుతం యోగా శిక్షణ కేంద్రాల్లో శారీరకపరమైన ఆసనాలు అప్పట్లో ఉండేవి కాదన్నారు. గడచిన శతాబ్ద కాలంలో ప్రపంచీకరణలో భాగంగా యోగా కూడా అనేక రూపాలు తీసుకుందన్నారు. విభిన్నమైన కొత్త ఆసనాలు ఆచరణలోకి వచ్చాయన్నారు. చాలా దేశాల్లో యోగాకు ప్రాధాన్యత బాగా పెరిగిందన్నారు. యోగా శారీరక ధృఢత్వాన్ని అందిస్తుందన్నారు. బాల్యం నుండే యోగా అలవాటు చేసుకోవాలని సూచించారు. మాధవచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాధకులు తాటి వెంకన్న, సామంతుల శ్యామ్, బొడ్డు వంశీకష్ణ, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, బడితల రమేష్, శేఖర్ నాని, మండల రాంబాబు, రాము, దిలీప్ రెడ్డి,తిరుపతి, రమణ పాల్గొన్నారు.



గ్రామ సభల ద్వారా ఉపాధిహామీ పనులు ఆమోదం

నవతెలంగాణ-మహదేవపూర్

ఉపాధి హామీ చట్టం కింద రాబోయే 2025-26 ఆర్థిక సంవత్స రానికి ఉపాధి హామీ నిబంధనలను అనుసరించి లేబర్ బడ్జెట్, పనుల తయారు చేయుటకు బుధవారం మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో గమొదటి గ్రామ సభలు నిర్వహించారు. అంతకుముందు మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల సమక్షంలో గత మూడు సంవత్సరాల్లో ఉపాధి హామీ కింద చేపట్టిన పనులను, ఖర్చు చేసిన నిధులను వివరించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ కింద చేపట్టడానికి వీలున్న 266 రకంల పనుల నుండి గ్రామానికి అవసరం ఉన్న చిన్న నీటి కుంటలు, ఫీల్డ్ ఛానల్ పూడికతీత, ఫీడర్ ఛానల్ కూడిక తీత, పంట పొలాలకు రహదారుల నిర్మాణం వంటి పనులకు దరఖాస్తులు కోరారు. వ్యక్తిగతంగా అవసరం ఉన్న ఇంకుడు గుంతల నిర్మాణం, పండ్ల తోటల పెంపకం పనులకు సంబంధించి అవసరం ఉన్న వారి నుండి దరఖాస్తులు కోరారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో రాబోయే ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి పనులను చేపట్టుటకు ప్లానింగ్ ప్రాసెస్ కింద గుర్తించుటకు రేపటి నుండి వచ్చే నెల 2వతేదీ వరకు అదనపు కార్యక్రమఅధికారి, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతి గ్రామంలో మూడు రోజులపాటు పర్యటిస్తారని తెలిపారు. పనుల ఎంపిక చేసి గ్రామసభ నిర్వహించి పనుల ఆమోదం నిమిత్తం మండల పరిషత్ కార్యాలయంలో తీర్మానం ప్రతి అందిస్తామన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పనుల అంచనాలు రూపొందించి మండల పరిషత్ తీర్మానం చేశారు. అనంతరం పరిపాలన అనుమతి నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నామని తెలిపారు.

రేబిస్ నివారణ టీకాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ముద్దులపల్లిలో పశువైద్యుడు డాక్టర్ బి రాజబాబు గౌడ్ ఆధ్వర్యంలో పిచ్చికుక్క కాటుకు గురైన గేదెలకు, ముందస్తుగా మిగిలిన గేదెలకు రేబిస్ నివారణ టీకాలు వేయడం జరింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కుక్కకాటుపై నిర్లక్ష్యం చేయవద్దని అప్రమత్తంగా ఉండాలని పాడి రైతులకు అవగాహన కల్పించారు. కేవలం గీసుకపోయి గాయమైతే కొంత అలస్యంగా లక్షణాలు బయటపడుతాయని, లోతుగా పండ్లు దిగి కండను పీకేస్తే వ్యాధి త్వరగా బయటపడుతుందన్నారు. లక్షణాల్లో ప్రధానంగా కరిచిన చోట నొప్పి, వాపు, ఒళ్లు నొప్పులు, నీరసం ఆకలి మందగించడం, వాంతులు, పొడి దగ్గు, నాడీ మండల వ్యవస్థపై సంబంధిత లక్షణాలు కనిపిస్తాయన్నారు. పెంపుడు కుక్క అయినా యాంటీ రేబీస్ ఇంజక్షన్లు వేయించుకోవాలన్నారు. కుక్క కరిస్తే తప్పకుండా వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కళ్యాణ్, లక్ష్మణ్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు

డప్పులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం కాత్రేవుల నవీన్ యాదవ్ యువనేస్తం ఆధ్వర్యంలో ఎస్సి కాలని వారికీ డప్పులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు కాత్రేవుల లచ్చయ్య యాదవ్‌చ మండల యాదవ సంఘం నాయకులు కాటమేనా రాజయ్య యాదవ్, గ్రామ యాదవ్ సంఘం అధ్యక్షులు పంచిక మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కల్లా గట్టయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ బొగ్గుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గురై మహిళ రైతు మృతి

నవతెలంగాణ-రేగొండ

వ్యవసాయ బావి వద్ద పనులు చేస్తున్న ఓ మహిళ రైతుపై పిడుగు పడి మృతి చెందిన సంఘటన రేగొండ మండలం రంగయ్య పల్లి లో బుధవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కరట్లపల్లి లక్ష్మి (45) భర్త నగేష్ తో కలిసి తనకున్న వ్యవసాయ భూమిలో మిరప తోటకు పిండి చల్లుతుంది. ఈ క్రమంలో ఒక్కసా రిగా ఉరుములు, మెరుపులు వచ్చి వర్షం రావడంతో పిడుగుపాటుకు గురైం ది. లక్ష్మి దగ్గరలో పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆమె భర్త నగేష్ తెలిపాడు. మృతురాలి మెడలో ఉన్న పుస్తెలతాడు ముక్కలై పిడు గు పడినప్పుడు వచ్చిన వేడితో కరిగిపోయినట్లు స్థానికులు గుర్తించారు. పిడుగుపాటుకు గురై మహిళ రైతు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు పలుముకున్నాయి. మృతి చెందిన మహిళ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

సీఐ నరేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రముఖ పాత్ర పోషిస్తాయని, ప్రజలందరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ నరేష్ కుమార్ అన్నారు బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీ ప్రజలు, పిప్పాల రాజేందర్, నూనె రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఐ హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేష్‌కుమార్ మాట్లాడుతూ... ప్రజల కోసం పోలీసు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గంజాయి, సైబర్ నేరాల నియంత్రణకు నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని అన్నారు. సీసీ కెమెరాల నిర్వహణకు పోలీసు శాఖ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఓటిపి ఎవరికి తెలియజేయవద్దని, అపరిచితుల వ్యక్తుల నుండి వచ్చే సందేశాలను ఓపెన్ చేయవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆన్ లైన్ లో నగదు పోగొట్టుకుంటే తక్షణమే 1930కు కాల్ చేసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిప్పల రాజేందర్, నూనె రాజు, కానిస్టేబుల్ శ్రీనివాస్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

తండ్రి పోలీస్ స్టేషన్‌లో పిటిషన్ ఇచ్చాడని

పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం

నవతెలంగాణ-గణపురం

తండ్రి పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇచ్చాడనే మనస్థాపంతో కొడుకు మోటపోతుల రాజు బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. తెలిసిన వివరాల ప్రకారం గాంధీనగర్ గ్రామానికి చెందిన మోటపోతుల రాజు అనే వ్యక్తి కొందరి వద్ద అప్పు చేశాడు. అప్పులు ఇచ్చిన వ్యక్తులు రాజు తల్లిదండ్రులను అప్పు తీర్చమని అడిగారు. ఈ విషయంపై తల్లిదండ్రులు కొడుకును మందలించడంతో రాజు వారిపై దాడి చేశాడు. దీంతో తమ కొడుకు రాజు కొట్టాడని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అతడిని విచారణ నిమిత్తం బుధవారం స్టేషన్‌కు పిలిపించారు. దీంతో అవమానం తట్టుకోలేకపోయిన రాజు స్టేషన్ ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. దీంతో కుటుంబ సభ్యులే 108 వాహనంలో ములుగు సామాజిక ఆసుపత్రికి తరలించారు.

జర్నలిస్ట్ శ్రీశైలంకు మంత్రి పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండలం లోని గారేపల్లిలో సువిద్య పాఠశాల వ్యవ స్థాపకులు, సీనియర్ జర్నలిస్టు కేఎస్ అలియాస్ కొట్టే శ్రీశైలం పటేల్‌ను బుధవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించారు. ఇటీవల కొట్టే శ్రీశైలం తల్లి బుచ్చమ్మ అనారోగ్యంతో మతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి గారేపల్లిలోనీ సువిద్య స్కూల్లో కొట్టే శ్రీశైలం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివర్గాల అండగా ఉంటుందని ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు గౌడ్,తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, కాటారం మాజీ ఉప సర్పంచి నాయిని శ్రీనివాస్ ముదిరాజ్, మహాముత్తారం మాజీ జెడ్పిటిసి మడిపల్లి సమ్మయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన మల్సాని ప్రమీల కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము నాయకులు ఎలేటి సదాశివరెడ్డి, బద్దం మోహన్ రెడ్డి,బండారి కొమురయ్య,ఎర్రబెల్లి పున్న చంద్రరావు, మాజీ ఉపసర్పంచ్ నర్సింగరావు, గుర్రపు అన్నారెడ్డి,నరసింహారెడ్డి, శ్రీనివాస్, జయపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను నియమించాలి

ఆలిండియా అంబేద్కర్ సంఘం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ పిల్లల వైద్యుడు మనస్తిష్య వైద్యులను నియమించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందించారు. ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాలకు వైద్యులు లేక సరైన వైద్యం అందడం లేదని, ఆసుపత్రికి వచ్చే రోగులను కుదుర ప్రాంతాలకు పంపిస్తున్నారని దీంతోపాటు గుండె మూత్రపిండానికి సంబంధించి పరీక్షలు లేక పేద ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రసవ వేదనతో వస్తే భూపాలపల్లి వరంగల్ లాంటి దూర ప్రాంతాలకు పంపిస్తున్నారని వెంటనే వైద్యులను పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో అధ్యక్షులు మెరు గు లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు లింగాల రామయ్య ఉన్నారు

స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో గ్రామసభలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని గణపురం ధర్మారావుపేట. గాంధీనగర్. బుద్ధారం. గ్రామాలలో బుధవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఎల్ భాస్కర్ హాజరై మాట్లాడారు ముందుగా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పిం చారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2025-26లో చేపట్టే పనుల గుర్తింపు- ప్రణాళిక గురించి చర్చించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందం, మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్, మాజీ కోఆప్షన్ చోటే మియా, పంచాయతీ సెక్రటరీలు విజేందర్, షఫీ, హేమంత్. రాకేష్. టి ఏలు శ్రావణ్ కుమార్, రాజశ్రీ, నవ్య, ఎఫ్ఎలు శ్రీదేవి, సుజాత పాల్గొన్నారు.

కోల్ బెల్ట్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రామప్ప కాలనీలో బుధవారం సింగరేణి అధికారులు స్వచ్ఛత హి సేవ 4.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి భూపాలపల్లి ఏరియా జిఎం హబీబ్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు ఆచరించిన విధానాలను ఆదర్శంగా తీసుకొని, ఆచరించాలని దానిలో భాగంగా పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటిక్ 1 గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ , ఏజీఎం(ఐఈడి) ఎస్ జ్యోతి, ఇతర అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.